# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 26, డిసెంబర్ 2023 | 16 పేజీలు


## ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకు
# అధికారులు సిద్ధంగా ఉండాలి



16లో..

**జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన, ఆరు గ్యారంటీల అమలు కోసం ఈనెల 28వ తేదీ నుంచి జనవరి 6వరకు సంబంధిత అర్హుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందని, అందుకోసం జిల్లా వ్యాప్తంగా అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో

## గ్రామాల్లో....
# ప్రజా పాలన



వివరాలు 2లో..



- సీఎం రేవంత్ దూకుడు
- 28 నుండి జనవరి 6 వరకు గ్రామ సభలు
- అధికారులు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేసిన సీఎం
- ఇంచార్జి మంత్రుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు
- అధికారిక కార్యక్రమాల్లో మంత్రులు ఎమ్మెల్యేలు బిజీ, బిజీ
- నేడు ఓరుగల్లుకు మంత్రి పొంగులేటి రాక

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

దేశాభివృద్ధికి పల్లెలో పల్లుకొమ్ములు.. గాంధీజి కలలు కన్న గ్రామ స్వరాజాన్ని స్థాపించాలనే సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభల ద్వారా ప్రజాస్వామిక పరి పాలనను అందించడానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే నూతనంగా ఏర్పడిన రోజే ఆరు శ్రీమతి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం విధితమే అందులో రెండు గ్యారంటీలు అయినా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ భీమాను పదిలక్షలకు పెంచడం లాంటివి వెంటనే అమల్లోకి తీసుకొచ్చారు. ఆరు గ్యారంటీల్లో భాగమైన మహాలక్ష్మి, రూపాయలు 500లకే గ్యాస్ సిలెండర్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగ బృతి తదితర హామీలను నెరవేర్చుటకు గ్రామాల్లో గ్రామ సభల ద్వారా ప్రజల సమక్షంలోనే ఎంపిక చేసే ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు పర్చడంలో సీఎం రేవంత్ దూకుడు పెంచారు. అందులో భాగంగానే డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు వారం రోజుల పాటు అధికారులే ప్రజల వద్దకు వెళ్లి ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని గ్రామ సభల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో అర్హులను ఎంపిక చేసే కార్యక్రమాన్ని చేపట్టింది. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలకు ఒక్కో జిల్లాకు ఒక్కో మంత్రిని ఇంచార్జిలుగా నియమించి మంత్రుల ఆధ్వర్యంలో కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు సమన్వయంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులు, మంత్రులతో రివ్యూ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు, గ్రామ సభల కోసం 28కి ముందే ఒక ప్రణాళికను...

*ప్రభాతవార్త,వరంగల్ :* కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ఉద్యోగుల్లో బదిలీ టెన్సన్ మొదలైంది. ఎన్నికల విధుల్లో భాగంగా జిలా, నియోజకవర్గాల మారి పోస్టింగ్ చేరిన రెవెన్యూ, పోలీస్ తదితర అధికారులు ఇప్పుడు బదిలీల ప్రక్రియ మొదలయ్యే అవకాశాలు కనిపిస్తుడడంతో వారు అలర్టయ్యారు. ఇదే సమయంలో అనుకున్నట్లుగా జరగకుంటే బదిలీపై ఎక్కడకు వెళ్లాల్లి వస్తుందనో టెన్షన్ కూడా వారిని వెంటాడుతోంది.

2లో..

## టెన్షన్....
# టెన్షన్



- తాజాగా వరంగల్ మార్కెట్ కమిటీ కార్యదరి ట్రాన్స్‌ఫర్..
- అధికారుల్లో ఆందోళన
- అనుకూల పోస్టింగ్ కోసం పైరవీలు
- ఎమ్మెల్యేల సన్నిహితులతో ప్రయత్నాలు


**రెవెన్యూ, పోలీసుల బదిలీలు..**

ఎన్నికల విధుల్లో భాగంగా బదిలీ అయినా రెవెన్యూ, పోలీస్ అధికారులు ఇప్పుడు బదిలీల ప్రక్రియ ఉంటుందని సమాచారం. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లోని ఆర్డీవోలు. తహసీల్దార్ స్థాయి అధికారుల బదిలీలు ఉంటాయని తెలుస్తోంది. అలాగే పోలీస్‌శాఖకు సంబందించిన డీఎస్పీ,ఏసీపీ,

**బదిలీలు షురూ..**

వరంగల్ జిల్లాలో బదిలీల ప్రక్రియ ప్రారంభమైంది. తాజాగా ఆసియాలో అతిపెద్ద మార్కెట్‌గా పేరొందిన ఏనుమాముల మార్కెట్ కమిటీ కార్యదరి రాహుల్ శనివారం బదిలీ అయ్యారు. దీంతో జిల్లా వ్యాప్తంగా ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. ఎక్కడికి బదిలీ చేస్తోరనని టెన్సన్ పడుతున్నారు. తాజాగా కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం మార్కెటింగ్ శాఖలో డిప్యూటేషన్ మీద పనిచేస్తున్న సెలక్షన్ గ్రెడ్ కార్యదర్శులను బదిలీ చేసింది. ఇందులో భాగంగా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సెలక్షన్ గ్రెడ్ సెక్రటరీ రాహుల్ సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు బదిలీ చేశారు. గతంతో ఏనుమాముల వ్యవసామ మార్కెట్ సెలక్షన్ గ్రెడ్ కార్యదర్శిగా పని చేసిన సంగయ్య హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్లో పని చేశారు. కాగా, ఆయన డిప్యూటేషన్‌ను ఉప సంహరించుకోవడంతో తిరిగి వరంగల్ మార్కెట్‌కు వచ్చేశారు.

## జిల్లాలో కరోనా....
# కలకలం



8లో..

- ఒకే కుటుంబంలో నలుగురికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ
- ఆందోళన అవసరం లేదని జిల్లా వైద్యాధికారి వెల్లడి

*గణపురం, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు కరోనా భారిన పడ్డారు. మొదట ఆకుటుంబంలోని వృద్ధురాలికి కోవిడ్ నిర్ధారణ అవ్వగా, కుటుంబంలోని మిగతా నలుగురు కూడా ఆర్టీపీసీఆర్ టెస్టులు చేయించుకున్నారు. ఆనలుగురికి కోవిడ్ పాజిటివ్

## పనులపై ...
# దృష్టి పెట్టండి



2లో..

*మేడారం, ప్రభాతవార్త :*

భక్తుల రాక మొదలైందని, పనులు ఆలస్యం చేయవద్దని పనులపై దృష్టి పెట్టాలని శిశు సంక్షేమ శాఖ, గిరిజన శాఖ మంత్రి

- జాతరకు వచ్చే భక్తులకు తగినట్లుగా ఏర్పాట్లు ఉండాలి
- చింతల క్రాస్ వద్ద రోడ్డు సక్రమంగా లేదని పక్కాగా చేయించండి
- ప్రైవేటు వాహనాలు ఇటు వైపుగా వస్తే పనులు మంచిగా ఉండాలి
- అధికారులు సమన్వయంతో పనులు చేయించండి
- లక్నవరం నీటిని వృధాగా పోనివద్దు
- స్టోరేజ్ చేయమని ఆదేశం ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి
- అంతా సీనియర్లే కదా
- శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

# టెన్షన్..టెన్షన్

**మొదటి నేజి తరువాయి :**

డీఎస్పీ, ఏసీపీ, ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్ ర్యాంకు ఆఫీసర్లు కొందరు పోస్టింగుల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

**పోస్టింగ్‌ల కోసం సిఫార్స్ లెటర్లు..**

గతంలో పనిచేసిన స్థానాల్లోకి, లేదంటే అనుకూల మండలాల్లో పోస్టింగ్ ఇప్పించుకునేందుకు కోసం చాలా మంది అధికారులు ఇప్పుడే ప్రయత్నాలు మొదలుపెట్టినట్లుగా చర్చ జరుగుతోంది. గతంలో ఎమ్మెల్యేల సిఫార్సుల ద్వారా పోస్టింగ్‌లను దక్కించుకున్న అధికారుల బదిలీల ప్రక్రియ ప్రస్తుతం ఎలా కొనసాగ నుదోనన్న ఆసక్తి నెలకొన్నది. ఈక్రమంలో ఎమ్మెల్యేలకు సన్నిహితులైన వారి ద్వారా తమ పనులు చేయించుకునేందుకు యత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. కాగా, ఈసారి ఎమ్మెల్యేల సిఫార్స్ లెటర్లుతో కాకుండా ఉన్నతాధి కారుల సూచనలతోనే బదిలీలు ఉంటా యని అభిప్రాయం డిపార్ట్‌మెంట్‌లో జరుగు తోంది. ఇది ఎంత వరకు నిజమవుతోందనేది మరి కొద్ది రోజులుగా ఆగితేనే గాని తెలియదు.

# పనులపై దృష్టి పెట్టండి

**మొదటి నేజి తరువాయి :**

సీతక్క అన్నారు. సోమవారం మంత్రి మేడారాన్ని సందర్శించారు. జాతర పరిసరాల్లో అధికారలుతో కలిసి పర్యటించారు. నార్లాపురం, చింతలక్రాస్ గుండ్ల వాగు వద్ద రెండు వైపులా గుంతలు పడ్డాయి. వీటిని తొందరగా పూర్తి చేయించమని ఆదేశించారు. అదేవిధంగా లక్నవరంలో నీళ్ళు వృధాగా పోతున్నాయి. వాటిని అరికట్టి స్టోరేజ్ చేయమని సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చారు. ఉన్నతాధికారులను పటిష్టంగా పనులపై శ్రద్ధ పెట్టాలని, ఇప్పటికి కూడా పనులు ప్రారంభించకపోతే ఏ మాత్రం బాలేదన్నారు.

**-నార్లాపురం, చింతల క్రాస్ రోడ్డుపై దృష్టి పెట్టండి**

ఇటువైపుగా ప్రైవేటు వాహనాలు బాగా వస్తాయి. ప్రైవేటు వాహనాల జోరు ఉంటుంది. దృష్టి పెడితే నియంత్రణ చేయవచ్చు. జిల్లా





ఎస్పీకు సూచించారు. తప్పకుండా కమాండింగ్ ఉంటుందని పస్ర సీఐ శంకర్ మంత్రి దృష్టికి తెచ్చారు. అంతే కాకుండా భక్తుల రద్దీ విపరీతంగా ఉంటుంది. అంతర్గత రోడ్లపై దృష్టి పెడితే బాగుంటుంది. ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాల్సిన బాధ్యత మీపైనే ఉందన్నారు. అదేవిధంగా వాహనాల పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఊరట్టం వంతెన నుండి ఊరి చివరి వరకు జంపన్నవాగు సమీపంలోని కాజ్వే వరకు భక్తుల రద్దీ ఉంటుందని, జాగ్రత్తగా పరిశీలించాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. పోలీసు అధికారులు కూడా ఊరట్టం కాజ్వే నుండి స్థూపం వరకు రోడ్డు మీద ఇరు వైపులా మొబైల్ బృందాలు ఉండాలని సూచించారు.

**-అధికారులు ఒకరికి ఒకరు సమన్వయంతో పనులు చేయించండి**

జాతర సమయం దగ్గర పడుతుందని, అధికారులందరూ కలిసి మెలిసి సమన్వయంగా ఉండి పనులు ప్రారంభించి వాటిపై శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీవో అంకిత్‌లకు సూచించారు. రోడ్లు, భవనాలు, సాగునీటి అధికారులు వారి పనులను తొందరగా ప్రారంభించినట్లు అయితే భక్తులకు అనుగుణంగా ఉంటాయి. పనులు ప్రారంభించకపోవడంతో భక్తులకు అనుకూలంగా లేక ఇబ్బందులు పడతారన్నారు. జనవరి 20 లోపు పనులు పూర్తి అయ్యే విధంగా చూడాలని, ఇప్పటికే రెండు దఫాలుగా మంత్రి సీతక్క ఆదేశించారు. అయినప్పటికి శ్రద్ధ చూపడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ డీఈ సతీష్‌కుమార్, పీఆర్‌డీఈ రవీందర్, ఎండోమెంట్ ఈవో రాజేందర్, డీపీవో వెంకయ్య, జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం, డీపీఆర్‌వో రఫిక్, సర్పంచ్ చిడెం బాబురావు, ఇతర శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# గ్రామాల్లో ప్రజా పాలన- సీఎం రేవంత్ దూకుడు

**మొదటి నేజి తరువాయి :**

కోసం 28కి ముందే ఒక ప్రణాళికను జిల్లా మంత్రుల ఆధ్వర్యంలో తయారు చేసి పరిస్థితులను అధికారులను ఒక్కో గ్రామానికి ఇంచార్జులుగా నియమించి గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు సిద్ధం అవుతున్నారు. అందులో భాగంగానే ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో ఉన్నటువంటి శాసన సభ్యులు ఓ వైపు ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటూనే నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తూ అధికారులతో రివ్యూ నిర్వహిస్తూ బిజీ అయ్యారు. మంత్రులు శ్రీమతి కొండా సురేఖ, సీతక్కలు వారి వారి నియోజకవర్గాల్లో సైతం క్రిస్మస్ సందర్భంగా సోమవారం పలు చర్చిల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొంటూ సుడిగాలి పర్యటనలు









చేశారు. ఆయా జిల్లాల కలెక్టర్లు నేడు మంత్రుల సమక్షంలో నియోజకవర్గాల వారిగా ఎమ్మెల్యేలు గ్రామ సభల కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించబోతున్నారు. అందులో భాగంగానే వరంగల్ ఉమ్మడి జిల్లాకు ఇంచార్జిగా నియమించిన రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు ప్రజాపాలనపై ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు ఇతర ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నేడు నిర్వహించబోతున్నారు.

**-గ్రామాల్లో సందడే... సందడి...**

కాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామిలు నెరవేర్చుటకు చేపట్ట బోతున్న గ్రామాల్లో ప్రజాపాలన కోసం చేపట్టబోయే గ్రామ సభల్లో లబ్ధిదారులైన నిరుపేదలు అతృతతో ఎదురు చూస్తున్నారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్నటువంటి ఈ గ్రామ సభ కార్యక్రమాల్లో పాల్గొనుటకు గ్రామ ప్రజలు ఉత్సాహాన్ని కనబరుస్తున్నారు. ముఖ్యంగా ఇల్లులేని నిరుపేదలు రేషన్ కార్డు లేని కుటుంబాలు, గృహిణిలకు అందించే రూ.2500తో పాటు 500లకే గ్యాస్ సిలెండర్, 2వేల రూపాయల నుండి 4వేలకు పెంచే పెన్షన్, అదేవిధంగా రైతు భరోసా కార్యక్రమాల్లో లబ్ధి చేకూరుతుందని గ్రామ ప్రజలు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# చిగురించిన ఆశలు, ఆరు గ్యారంటీలు!

## భృతిపై నిరుద్యోగుల నిరీక్షణ!

*ప్రభాతవార్త- పరకాల:*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీలు పరకాల ప్రాంత ప్రజల ఆశలను చిగురింపజేశాయి. ఆరు గ్యారంటీలలో రెండింటిని అధికారం చేపట్టిన దశలోనే సంతాకాలు చేసి ఆమోదించడంతో జనం ఆశావాహులు అవుతున్నారు. అలాగే మూడవ గ్యారంటీగా నిరుపేద మహిళలకు రూ.2500లు, నిరుద్యోగ భృతి ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుందని పాలకులు ప్రకటించారు. దీంతో తెల్లరేషన్ కార్డు కలిగిన మహిళలకు రూ.2500 అందించనున్నట్లు దీనికి గాను క్రిస్టమస్ పండుగ అనంతరం నిబంధనలను ప్రకటించే అవకాశముందని మంత్రి అనడంతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఉన్నత విద్యను అభ్యసించి వయోపరిమితి దాటిన ఉద్యోగాలు రాక దినసరి కూలీలుగా మారి దుర్భర జీవితాలు గడుపుతున్న వారేందరో ఉన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో ప్రతి నిరుద్యోగికి రూ.3వేల బృతి ఇస్తామని అన్నారు. దశాబ్ద కాలంగా రెండు పర్యాయాలు పాలించిన ఆ నేత నిరుద్యోగులను మోసం చేశారని నిరుద్యోగులు ఆరోపిస్తున్నారు. 57 ఏళ్లకే ఫించన్ ఇస్తామని దరఖాస్తులు చేసుకోగా వాటిని చెత్తబుట్టలో దాఖలు చేశారని ఆరోపిస్తున్నారు. అలాగే వయో పరిమితి దాటిన నిరుద్యోగులకు బృతి కల్పించకపోవడం పట్ల వారు నిరసన వ్యక్తం చేసి ఆ పార్టీ పతానికి పాల్పడ్డ విషయం గమనార్హం. ఈ క్రమంలో కాంగ్రెస్ మెనిఫేస్టోలో ప్రథమంగా ప్రియాంక గాంధీ నిరుద్యోగ బృతి రూ.4వేలు ఇస్తామని చెప్పడం గమనార్హం. పరకాల నియోజకవర్గంలో ఎన్నో కుటుంబీకులు ఉద్యోగాలు లేక ఒక రోజు పనిదొరికి మరో రోజు లేక దుర్భర జీవితాలు గడుపుతున్నారనే విషయాన్ని ప్రథమంగా పాలకులు గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విద్యలేని కుటుంబాల్లో కనీసం మహిళలకైనా రూ.2500 పింఛన్ అందించాల్సిన విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలి. అందుకు గాను గ్రామ సభల్లో అర్హులకు న్యాయం చేయాలని పరకాల జనం కోరుతున్నారు. ఈ నెల 28, 27వ తేదిల్లో నిర్వహించే గ్రామసదస్సులో వారికి గుర్తింపునివ్వాలని జనం కోరుతున్నారు.

# టీబీజీకేఎస్‌ను గెలిపించాలి

*భూపాలపల్లి, డిసెంబర్25, ప్రభాతవార్త*

ఈనెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్‌ను గెలిపించాలని సింగరేణి కార్మికులను భూపాలపల్లి మాజీ ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. పట్టణంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికుల వారసత్వ ఉద్యోగాలను ఆనాటి పాలక ప్రభుత్వాలకు తాకట్టు పెట్టిన సంఘాలు కార్మికులను ఓటు అడిగే హక్కులేదన్నారు. తండ్రీ కొడుకుల ఉద్యోగాలను కోల్పోయిన సింగరేణి కార్మికుల కుటుంబాల స్థితిగతులను గుర్తించిన కేసీఆర్ వారికి వారసత్వ ఉద్యోగాలను ఇవ్వాలని ఆనాడు ఆదేశాలు జారీ చేయగా కొన్ని సంఘాలు అడ్డుకోవటం కోసం కోర్టును ఆశ్రయించారని గుర్తు చేశారు. సింగరేణి కార్మికుల కోసం వారసత్వ ఉద్యోగాల కల్పన కోసం మెడికల్ అన్‌ఫిట్ ద్వారా సుమారు 15 వేల మందికి ఉద్యోగ అవకాశం కల్పించటం జరిగిందన్నారు. సింగరేణిలో ప్రవేటీకరణ, కాంట్రాక్టీకరణ వంటి విధానాలు జాతీయ సంఘాల ద్వారా వచ్చాయని, బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన అనంతరం కార్మికులకు అనేక ప్రయోజనాలను చేకూర్చటం జరిగిందన్నారు. సకల జనుల సమ్మె వేతనాలు, లాభాల వాటాను 16 నుండి 32 శాతంకు పెంపు, ఉచిత విద్యుత్, ఏసీ సదూపాయం, ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబాలకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా, రెండో కాన్పుకు అవకాశం, యూనిఫాం వంటి అనేక సదూపాయాలను కల్పించటం జరిగిందన్నారు. ఇతర సంఘాలు ఏమి సాధించారని కార్మికులను ఓట్లు అడుగుతారని, సింగరేణిలో ఎటువంటి సమ్మెలు లేకుండా అనేక హక్కులను సాధించామన్నారు. సింగరేణి ఎన్నికల్లో తిరిగి బాణం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే మరిన్ని హక్కులను సాధించిపెడతామని వివరించారు. ఈ సమావేశంలో బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య, నాయకులు సదానందం, జగత్‌రావ్, కటకం జనార్ధన్, సజ్జనపు స్వామి, బుర్ర రమేష్, ఎండి కరీం, మాద హరీష్‌రెడ్డి, వెన్నంపల్లి క్రిష్ణమూర్తి, నర్సింగరావు, ఆర్ కనకయ్య, రాంచందర్, అన్నాడి మల్లారెడ్డి, డాక్టర్ బాలరాజు, బుర్ర రాజుగౌడ్, గౌరిపతిశర్మ తదితరులు పాల్గొన్నారు.



# ఏఐటియుసితోనే సింగరేణికి రక్షణ

### లాభాల వాటా సాధించిన

### ఘనత ఏఐటియుసిదే




భూపాలపల్లి, డిసెంబర్25, ప్రభాతవార్త
ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గెలవటం వలన సింగరేణిలో కార్మికులకు రక్షణ ఉంటుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, భూపాలపల్లి బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. సోమవారం భూపాలపల్లి ఏరియాలోని కెటికె కేఎల్‌పి, 6వ గని ఆవరణలో జరిగిన గేట్ మీటింగ్‌లలో వారు మాట్లాడారు. కార్మిక పోరాటాల ద్వారా గతంలో ఏఐటియుసి అనేక హక్కులను సాధించిందని, పోరాటాల ఫలితంగా వచ్చిన హక్కులను కార్మికులు అనుభవిస్తున్నారని అన్నారు. టీబీజీకేఎస్ గెలిచి 10 సంవత్సరాల కాలంలో కార్మికులకు సంబందించిన సమస్యలపై ఎటువంటి స్ట్రక్చర్ సమావేశాలను నిర్వహించకుండా దాటవేశారని గుర్తు చేశారు. కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకుపోవటంలో టీబీజీకేఎస్ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో టీబీజీకేఎస్ నాయకులు పైరవీలకు పాల్పడి కార్మికుల నుండి డబ్బులను దండుకున్నారని విమర్శించారు. కేంద్రంలో కొనసాగుతున్న మోదీ ప్రభుత్వం కార్మిక వర్గం సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను హరించివేశారని అన్నారు. ఇప్పటి వరకు 80 ఏళ్ల చరిత్రలో అనేక కార్మిక చట్టాలను ఏఐటియుసి మాత్రమే సాధించటం జరిగిందని, 1964లో బోనస్ చట్టం, పెన్షన్ తీసుకువచ్చిందని అన్నారు. నిరంతరం కార్మికుల పక్షాన నిలిచే ఏఐటియుసి ఈనెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించాలని రమేష్ కార్మికులను కోరారు. కార్యక్రమంలో భాగంగా ఏఐటియుసిలో 100 మంది చేరటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీలు మాటేటి శ్రీనివాస్, దోర్నాల తిరుపతి, పి శ్రీనివాస్, నాయకులు మాతంగి రాంచందర్, జి శ్రీనివాస్, చంద్రమౌళి, రవికుమార్, జి తిరుపతి, మల్లికార్జున్, తోట రాంచందర్, నాగేంద్రబాబు, కుమార్, నల్ల సత్తి, రాజేందర్, ఎస్ తిరుపతి, కే శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, రాయమల్లు, సమ్మిరెడ్డి, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నర్సంపేటను అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలి



చెన్నారావుపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త
సమస్యల పరిష్కరిస్తూ నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని బీఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ గుండాల మధన్‌కుమార్ అన్నారు. ఇటీవల శాసనసభకు ఎన్నికైన మాధవరెడ్డిని క్రిస్మస్ సందర్భంగా చెన్నారావుపేటలో చర్చిలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేటలో పెండింగ్లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించి పేద ప్రజలకు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేయాలని మనస్పూర్తిగా కోరుకున్నాడు. ఈ సందర్భంగా మాధవరెడ్డిని బీఎస్పి పార్టీ నాయకులు సన్మానించినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బుర్రి సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేష్, మండల అధ్యక్షుడు ఒంటరి రాములు, నాయకులు శ్రీకాంత్, నగేష్, క్రాంతి తదితరులు ఉన్నారు.

# అమరవీరుల త్యాగాలను మరువలేము



దుగ్గొండి, డిసెంబర్ 25, ప్రభాతవార్త
అమరవీరుల త్యాగాలను ఎప్పుడు మరిచి పోమని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి అన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో సోమవారం సిరిబొమ్మల లక్ష్మీనారాయణ, కత్తి సాంబయ్యల 34వ వర్ధంతి నిర్వహించారు. ముందుగా చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. గ్రామంలో ప్రధాన రహదారుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టజీవుల కోసం నిరంతరం పరితపిస్తూ ముందుకు సాగుతున్న ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మద్దికాయల ఓంకార్ కళలు కన్న సమ సమాజ రాజ్య స్థాపన కోసం కార్యకర్తలు నిరంతరం సైనికుడిలా కృషి చేయాలన్నారు. గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని బలోపేతం చేసేవిధంగా నిరంతరం ప్రతి కార్యకర్త పాటుపడాలన్నారు. అమరవీరుల త్యాగాలు ఎప్పుడు వృదా కానివ్వమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, నాయకులు గోనె కుమారస్వామి, కన్నం వెంకన్న, మంద రవి, నర్ర ప్రతాప్, నాగెల్లి కొమురయ్య, సింగతి మల్లికార్జున్, కుసుంబ బాబురావు, వంగాల రాగసుధ, బుడిమె సురేందర్, పేరబోయిన సాయిలు, వనపర్తి వెంకటయ్య, హుస్సేన్, లక్ష్మీనారాయణ, సుధాకర్, సిరిబొమ్మల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 15 క్వింటాళ్ల బెల్లం పట్టివేత

చెన్నారావుపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త
అక్రమంగా తరలిస్తున్న బెల్లంను పట్టుకున్నట్లు ఎస్ఐ వస్రం శ్రీనివాస్ తెలిపారు. నర్సంపేట, నెక్కొండ ప్రధాన రహదారి అమీన్‌పేట గ్రామ సమీపంలో సోమవారం తెల్లవారు జామున వాహనాల తనిఖీ చేపట్టామన్నారు. బొల్లెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 15 క్వింటాళ్ల బెల్లంతో పాటు మూడు క్వింటాళ్ల పట్టికను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వాహనాన్ని స్టేషన్‌కు తరలించి ఇందుకు బాధ్యులైన పదహారుచింతల్‌తండా గ్రామానికి చెందిన బానోతు జుమ్మిలాల్, డ్రైవర్ రియాజ్‌లపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు.

## అవకాశం కల్పిస్తే హక్కులను కాపాడుతాం

భూపాలపల్లి, డిసెంబర్25, ప్రభాతవార్త
సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించి అవకాశం కల్పిస్తే హక్కులను కాపాడుతామని బీఎంఎస్ భూపాలపల్లి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ప్రకటించారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని బ్రాంచి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అప్పాని శ్రీనివాస్ మాట్లాడారు. మిగుల బడ్జెట్‌లో గల సింగరేణి సంస్థను బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే అప్పుల సింగరేణిగా మార్చారని అన్నారు. నూతన గనులను చేపట్టక పోవటంతో పాటు సింగరేణి ఆర్జిస్తున్న సొమ్మును ఇతర ప్రాంతాలకు బదిలీ చేయటం, ప్రభుత్వరంగ సంస్థలైన జెన్‌కో, ట్రాన్స్‌కో వంటి సంస్థలు కోట్లాది రూపాయలు బకాయి పడినప్పటికి వసూలు చేయటంలో పాలక ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. 2014లో సింగరేణి మిగులు నిధులు 3500 కోట్లు ఉండగా నేడు సింగరేణి బ్యాంకుల్లో తీసుకున్న అప్పులు 10800 కోట్లు, సింగరేణికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు 26700 కోట్లు ఉందని, తెలంగాణ సాధించుకొని కేసిఆర్ సింగరేణిని నిండా ముంచారని ఆరోపించారు. 2014 నుండి 2023 వరకు ప్రగతి భవన్‌కు పిలిచి సింగరేణి కార్మికులకు ఉద్యోగ అవకాశాలు పెంచే నూతన గనులను చేపడతామని హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. సింగరేణిలో నడుస్తున్న అండర్‌గ్రౌండ్ గనులను కేసిఆర్ ప్రభుత్వం ప్రవేట్ పరం చేస్తుంటే నోరు మెదపని టీబీజీకేఎస్, ఏఐటియుసిలు ఇప్పుడు ఏ విధంగా కార్మికుల ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. సింగరేణిలో బిఎంఎస్ అధికారంలోకి రాగానే సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి చేసే ప్రవేట్ విధానాను పూర్తిగా రద్దు చేస్తుందని, కార్మికుల ఉద్యోగ భద్రతను కల్పిస్తామని, ఈ ఎన్నికల్లో కాగడా గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## సింగరేణిలో ఐఎన్‌టియుసి గెలిపించాలి

### గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు



భూపాలపల్లి, డిసెంబర్25, ప్రభాతవార్త
సింగరేణి సంస్థలో ఈనెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టియుసిని గెలిపించాలని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికె 5వ గని ఆవరణలో, ఏరియా ఆసుపత్రి, వర్క్‌షాపులలో జరిగిన గేట్ మీటింగ్‌కు ఐఎన్‌టియుసి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య అధ్యక్షత వహించగా ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలో గత పాలకుల విధానాల మూలంగా రాజకీయ జోక్యం పెరిగిందని, కార్మికుల సమస్యలు పరిష్కరించబడలేదని అన్నారు. అధికారంను అడ్డం పెట్టుకొని గుర్తింపు సంఘం హోదాలో పైరవీలకు మాత్రమే పరిమితం అయ్యాయని, కార్మికుల సమస్యలను గాలికి వదిలేసారని ఆరోపించారు. సింగరేణి సంస్థలో నూతన గనుల ఏర్పాటు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు పూర్తిగా విఫలం అయ్యాయని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ పరిరక్షణ, మనుగడకు ఎటువంటి డోకా లేకుండా చర్యలు తీసుకుంటారని, అదే విధంగా గని కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుటకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించటం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం కార్మికులకు ఎంతో చేశామని ప్రకటనలు చేస్తుందని, కార్మికులకు కనీసం విద్య, వైద్య సదుపాయం అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి ఆసుపత్రులలో మెరుగైన చికిత్స అందించుటకు వైద్యులు కరువయ్యారని, అధునాతన పరికరాలు లేకుండా పోయాయని అన్నారు. సింగరేణి కార్మికులకు పనిస్థలాల వద్ద అనుభవిస్తున్న అనేక సమస్యలు తన దృష్టికి వచ్చాయని, త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి పరిష్కరించుటకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి సంస్థ మరింత అభివృద్ధి దిశగా పయనించాలంటే వచ్చే ఎన్నికల్లో ఐఎన్‌టియుసి గడియారం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కార్మికులను గండ్ర సత్తన్న కోరారు. ఈ సమావేశంలో నాయకులు అప్పం కిషన్, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు పసునూటి రాజేందర్, నాయకులు రత్నం సమ్మిరెడ్డి, మండల శ్రీనివాస్, మధుకర్‌రెడ్డి, ఆర్ సమ్మిరెడ్డి, నర్సింగరావు, హుస్సేన్, కుమారస్వామి, వేణుగోపాల్, రాయగట్టు, రాంచందర్, కూతురు కుమారస్వామి, రాంబాబు, శనిగరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేత



దుగ్గొండి, డిసెంబర్ 25, ప్రభాతవార్త
నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని తెలంగాణ రైతు సంఘం సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం సలహాదారు ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలన్నారు. వ్యవసాయ మార్కెట్‌లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్, జనరల్ సెక్రటరి ఓదెల రాజన్న, రైతు నాయకులు పుచ్చకాయల బుచ్చిరెడ్డి, జెండా అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

**-ఆర్‌సిఓ నీలం ముత్తయ్య వెల్లడి..**

**-27నుండి గిరిజన గురుకుల రాష్ట్ర స్థాయి క్రీడలు**

**కాటారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

ఈనెల 27నుండి 30వరకు నాలుగు రోజుల పాటు గిరిజన గురుకులాల రాష్ట్ర స్థాయి క్రీడలను నిర్వహించనున్నట్లు మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ఆర్‌సిఓ నీలం ముత్తయ్య, గిరిజన గురుకుల బాలుర కళశాల ప్రిన్సిపాల్ జేకె బుచ్చయ్య సోమవారం తెలిపారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ..కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకులం బాలుర కళశాలలో 7వ రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు జరుగనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో నాలుగు జోన్‌లు ఉన్నాయని, ఆదిలాబాద్, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల నుండి జోన్‌కు 300మంది చొప్పున 1200మంది బాలురు పోటీలలో పాల్గొంటారని తెలిపారు. అక్టోబర్‌లో జరిగిన జోనల్ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులు ఈక్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. ప్రధానంగా క్రీడల్లో కబడ్డీ, వాలీబాల్. ఖోఖో, బాక్సింగ్ ఇంకా ఎన్నో క్రీడలున్నాయన్నారు. అథ్లెటిక్స్‌లో 100, 200, 400, 600, 800మీటర్లలు, లాంగ్‌జంప్,



హైజంప్, షాట్‌పుట్ హ్యాండ్‌బాల్ ఉన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడలకు రానున్న విద్యార్థులకు, స్టాఫ్‌కు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాట్లు కల్పిస్తున్నట్లు గిరిజన గురుకుల బాలుర కళశాల ప్రిన్సిపాల్ జేకె బుచ్చయ్య తెలిపారు.

# వైభవంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం

**కాటారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో ఆదివారం రాత్రి నిర్వహించిన మహ పడిపూజ మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. పీచర రామకృష్ణ రావు 25వ పడి, జనగామ కార్తీక్ రావు 6వ పడిల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ చక్రవర్తుల పురుషోత్తమాచార్యులు గురుస్వామిచే పడిపూజ కనుల పండువగ సాగింది. ఈసందర్భంగా ప్రత్యేకంగా పూలతో మెట్లను అలంకరించి, అయ్యప్ప స్వామికి ప్రత్యేక



అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు అయ్యప్ప నామస్మరణతో ప్రాంగణమంత మారుమ్రోగింది. కాలు బృందం, భక్తాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో అయ్యప్ప భజనలతో హోరెత్తింది. ఈకార్యక్రమంలో పూజారులు నాగరాజు శర్మ, భానుప్రసాద్ శర్మ, గురుస్వాములు బచ్చు అశోక్, చీమల రాజు, ప్రభాకర్ రెడ్డి, వెంకన్న, జక్కు మొగిలి, పసుల రాంచంద్రం, వెంకటేష్ గౌడ్, సత్యనారాయణ, సంతోష్, శ్రీనివాస్, సంపత్ రావు, అశోక్, ధీక్షపరులు, భక్తులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గండ్రను కలిసిన పూర్వ విద్యార్థులు



**గణపురం, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఉన్నత పాఠశాల 1980-81 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తనతోటి విద్యార్థి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి భూపాలపల్లి ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. వారు పాఠశాల స్థాయిలో పాత తీపి గుర్తులను నెమరువేసుకున్నారు. అనంతరం వారి తోటి సహచరుడు అయిన పులాల సాంభయ్య కుమారుడు ఓం ప్రకాష్ నిఖిత నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో అనకాపల్లి ఆర్డీఓ తాళ్లపల్లి రాజన్న గౌడ్, మారగాని సదానందం గౌడ్, పిడి ల్యాదల్లా రమేష్ గౌడ్, ఎం.సమ్మయ్య, లైన్‌మెన్ రవి, ఏఎస్ఐ సురేందర్ రెడ్డి, ఎల్.రాజమౌళి, పిఎస్ హెచ్ఎం ఎం.సదయ్య, వ్యాపారవేత్త రంగు జగదీశ్వర్, మార్క సదయ్య, టి.సదానందం, వెంకన్న, డి.రవీందర్, పి.సాంభయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

**-పాల్గొన్న ఎంపిపి చింతలపల్లి మలహర్ రావు**



**మల్హార్‌రావు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లతో పాటు అన్ని గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎంపిపి చింతలపల్లి మలహర్‌రావు, అడువాలపల్లి గ్రామంలోని చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యమ్రంలో సింగిల్‌విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కిషన్ నాయక్, గ్రామశాఖ అధ్యక్షులు రాజు నాయక్, అజ్మీర రాజు నాయక్, శివ కుమార్, మెట్టుపల్లి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి




**రేగొండ, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

వ్యవసాయ బావి వద్ద గడ్డి మేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు తీగలు తగిలి ఎద్దు మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. గోరికొత్తపల్లి మండలకేంద్రానికి చెందిన మరిగిద్ద బాబురావు వ్యవసాయ పనుల నిమిత్తం బావి వద్దకు వెళ్లారు. ఎడ్లను మేతకు వదిలి వ్యవసాయ పనులు చేసుకుంటున్నారు. ఈక్రమంలో మేత వేస్తూ ఎడ్లు అక్కడే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లడంతో ఒక ఎద్దుకు కరెంట్ షాక్ తగలి అక్కడికక్కడే మృతి చెందిందని రైతు తెలిపారు. ఎద్దు విలువ సుమారు రూ.75,000వరకు ఉంటుందని రైతు తెలిపాడు. ఎద్దు మృతితో నష్టపోయిన రైతుకు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని గ్రామస్థులు కోరారు.

# నేడు సాయిబాబా ఆలయంలో దత్త జయంతి వేడుకలు

**గణపురం, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



మండలకేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో దత్త జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు వినయ్ తెలిపారు. దత్త జయంతి సందర్భంగా ఆలయ నిర్వాహకులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈసందర్భంగా ఆలయంలో ఉదయం కాగడ హారతి, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, సహస్రనామ అర్చన, మధ్యాహ్నం హారతి, అయ్యప్ప స్వాములకు, భక్తులకు మహ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఆలయంలో నిర్వహించే దత్త జయంతి వేడుకలకు మండలంలోని ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

# జెండా గద్దె కూల్చడాన్ని ఖండిస్తున్నాం..

**-జిల్లా అంబేద్కర్ సంఘం వైస్ ప్రసిడెంట్ తాండ్ర మల్లేష్**

**మల్హార్‌రావు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన తాడిచర్ల హనుమాన్ సెంటర్‌లోని ఎమ్మార్పీఎస్ జెండా గద్దె కూల్చడాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంబేద్కర్ సంఘం వైస్ ప్రసిడెంట్ తాండ్ర మల్లేష్ తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ..మా జాతిని జెండా అవమానపరిచే విధంగా జేసిబితో జెండా గద్దెను కూల్చిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన, నిరసన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు అక్కపాక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్‌పేయి జయంతి వేడుకలు



ప్రభాతవార్త-బాలసముద్రం: హనుమకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్‌లో బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో భరతమాత ముద్దుబిడ్డ, భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అర్పించారు. బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్ ఆధ్వర్యంలో యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ విజయ రామారావు, మాజీ మేయర్ డాక్టర్ టి.రాజేశ్వర్ రావు, బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్.పి.విజయ్ చందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష రెడ్డి, దేశిని సదానందం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పాశికంటి రాజేంద్రప్రసాద్, ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు జన్ను మధు, జిల్లా నాయకులు మందాటి శ్యాంసుందర్ రెడ్డి, తోపుచేర్ల మధుసూధన్ రావు, నర్మెట్ట శ్రీనివాస్, సొంటిరెడ్డి అరణ్య రెడ్డి, చల్లా జైపాల్ రెడ్డి, కస్తూరి నవీన్, శ్రీరాంరెడ్డి, హరీష్, వెంకట్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




## ౹భీమారంలో ఘనంగా క్రిస్మస్ సంబురాలు



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 25 ప్రభాతవార్త : హన్మకొండ భీమారంలో సోమవారం క్రిస్మస్ సంబురాలను ఘనంగా నిర్వహించారు. భీమారంలోని పరిశుద్ధాత్మ దేవాలయంలో క్రిస్మస్ మహోత్సవం, పీఠాధిపత్య దశవసంత వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ మహాఘనుడు డాక్టర్ ఉడుముల బాల శౌరెడ్డి భిషప్‌ను కేయూ దూరవిద్య కేంద్రం పీఠరో డాక్టర్ సంగాల ఎఫ్రామ్‌రాజ్ నేతృత్వంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భీమారం ఆర్‌సీఎం చర్చి ఫాదర్ నమింద్ర సురేందర్, ఫాదర్ అనూకిరణ్, చర్చి అధ్యక్షుడు సంగాల ప్రేమ్‌కుమార్, మాజీ చర్చి అధ్యక్షులు సంగాల యెన, సంగాల యూధా, కల్వల ప్రవీణ్, ఉపదేశి సంగాల బాబు, అశోక్, దయాకర్, రామకృష్ణ, శంకర్, కిషన్, కోటేశ్వర్, చిట్టిబాబు, సురేశ్, రాకేష్, రాజు, దేవప్రేమ, ఇతర సంఘస్తులు పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ టేబుల్ టెన్నిస్ (పురుషుల) టోర్నమెంట్‌కు కేయూ టీం



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 25 ప్రభాతవార్త : ఈనెల 27నుంచి 30వ తేదీ వరకు తమిళనాడు, చెన్నైలోని అంబేద్కర్ లా యూనివర్శిటీలో జరుగు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ టేబుల్ టెన్నిస్ (పురుషుల) టోర్నమెంట్‌కు కేయూ టీంను ఎంపికచేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య పి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో హన్మకొండ కిట్స్ కళాశాల నుంచి పి.భరత్‌కుమార్, కె.దీపిక్, జి.సాకేత్‌యాదవ్, జి.నిఖిల్‌రెడ్డి, విశ్వ విద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల కో ఎడ్యుకేషన్ నుంచి ఎం.ప్రణయ ఉన్నట్లు వీరికి మేనేజర్‌గా విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల ఖమ్మం అధ్యాపకులు పి.కోటయ్య వ్యవహరిస్తారని తెలిపారు. వీరికి వీసీ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అభినందించారు.

## మాజీ ప్రధాని అటలన బిహారి వాజ్‌పేయి 99వ జయంతి వేడుకలు



ప్రభాతవార్త-బాలసముద్రం: మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ అటల్ బిహారి వాజ్‌పేయి 99వ జయంతి సందర్భంగా కాజీపేట జంక్షన్‌లోని నిర్వ హించిన జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ హాజరై కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ విజయ రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, దేశిని సదానందం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు చిరా నర్సింగ్ గౌడ్, జిల్లా నాయకులు తోపుచేరన మధుసుధన్ రావు, ఆకుల శ్రీకాంత్, భగవాన్, ఉపాధ్యాయ, జీవన్, కరుణాకర్, శివ, రాజు, అరణ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పేయ్ జయంతి వేడుకలు



భీమదేవరపల్లి, డిశంబర్ 25, ప్రభాతవార్త : మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో వాజ్పేయ్ జన్మదిన వేడుకలను బీజేపీ కార్యకర్తలు ఘనంగా నిర్వహిం చారు. ఆదివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన వాజ్‌పేయ్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని వాజ్పేయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ .. వాజ్పేయ్ పరిపాలన ప్రపంచ దేశాలకు ఆదర్శంగా దేశంలోని కుగ్రామాలకు కూడా వాజ్పేయ్ సేవలు చేరాయని వాజ్పేయ్ జన్మదినాన్ని పరిపాలన దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకుడు దొంగల కొమురయ్య, సదానందం, శ్రీరామోజీ శ్రీనివాస్, దొంగల వేణు, సాయి, కరుణాకర్, కరుణాకర్‌రెడ్డి, రమేష్, మధుకర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని



ప్రభాతవార్త- బాలసముద్రం: హనుమకొండ జెఎన్ఎస్ గ్రౌండ్‌లో నేతాజీ వాకర్స్ (వాలీబాల్) అసోసి యేషన్ ఆధ్వ ర్యంలో సోమవారం నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు.

## ఇమ్మానుయేల్ ప్రేయర్ గాస్పెల్ చర్చిలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు




ప్రభాతవార్త-బాలసముద్రం: వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండల కేంద్రంలోని 47వ డివిజన్ ఇమ్మానుయేల్ ప్రేయర్ గాస్పెల్ చర్చిలో నిర్వహించిన క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు జంగా రాఘవరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల విజయ్‌కుమార్, హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె రంగనాథ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాహుల్ విద్యాసాగర్, రాజిరెడ్డి, కాసర్ల నాగేష్, అశోక్, చిన్న శేఖర్, విక్రమ్, చింటూ, క్రైస్తవ మత పెద్దలు, మతస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

భీమదేవరపల్లి, డిశంబర్ 25, ప్రభాతవార్త : మండలంలో క్రిస్మస్ వేడుకలు క్రిష్టియన్ సోదరులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజున యేసుక్రీస్తు జయంతి సందర్భంగా రివివల్ క్రిష్టియన్ సెంటర్ల వద్ద క్రిష్టియన్‌లకు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు కాంగ్రెస్ పార్టీ తరుపున జిల్లా యాదవ సంఘం నాయకులు ఆదరి రవీందర్ చేతుల మీదుగా పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్‌గౌడ్, ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుడికందుల రాజు, యువజన కాంగ్రెస్ నాయకులు చిట్కూరి అనిల్, పరకాల సాగర్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ ఖోఖో(మహిళా) టోర్నమెంట్‌కు కేయూ టీం



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 25 ప్రభాతవార్త : ఈనెల 26నుంచి 30వ తేదీ వరకు తమిళనాడు, చెన్నైలోని సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ తమిళనాడులో జరుగు సౌత్‌జోన్ ఇంటర్ యూని వర్శిటీ ఖోఖో(మహిళా) టోర్నమెంట్‌కు కేయూ టీంను ఎంపికచేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య పి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో ఖమ్మం విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల నుంచి బి.అనూష, టి.తేజ, కొత్తగూడెం టీటీడబ్ల్యూఆర్ డీసీ(డబ్ల్యు) నుంచి కె.శిరీష, జి.సంధ్యారాణి, విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల నుంచి ఇ.కృష్ణవేణి, కె.అంజలి, టి.రమ్య, ఎస్.అఖిల, పి.శృతి, ఎన్.నర్మద, ములుగు టీటీడబ్ల్యుఆర్‌డీసీ(డబ్ల్యు) నుంచి ఇ.రక్షిత, ఎ.నవ్య, యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీనుంచి కె.దివ్య, వరంగల్ ఎల్‌బీ కాలేజీ నుంచి ఎ.కావ్య, హన్మకొండ అరుణోదయ డిగ్రీ కాలేజీ నుంచి ఎస్.సోని ఉన్నట్లు వీరికి మేనేజర్‌గా మహబూబాబాద్ టీటీడబ్ల్యుఆర్ ఫార్మసీ కాలేజీ వ్యాయామ అధ్యాపకులు బి.జ్యోతి వ్యవహరిస్తారని వీరిని వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అభినందించారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



పర్వతగిరి, డిసెంబర్ 25, ప్రభాతవారత : పర్వతగిరి మండల పరిధిలోని ఏనుగల్లు బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వర్వదినం సంద ర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని కేక్ కట్ చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభువైన యేసు క్రీస్తు యొక్క బోధనలైన దయ, ప్రేమ, కరుణ, జాలి లాంటి సుగుణాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని పాటించాలన్నారు. అనంతరం చర్చి కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

# పూర్తయిన పంచాయతీ భవన నిర్మాణానికి రాని బిల్లు

**ఆర్థిక ఇబ్బంది కాంట్రాక్టర్**
**బిల్లు చెల్లించాలని కలెక్టర్‌కు వినతి**
**సర్పంచ్ సహకారంతో**
**నాణ్యతాయుతంగా**
**పనులు పూర్తి చేసిన గ్రామస్థాయి**
**కాంట్రాక్టర్**




**ములుగు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** ములుగు మండలం రాంచంద్రాపూర్ గ్రామంలో నూతనంగా గ్రామపంచాయతీ భవనం నిర్మించగా, సదరు కాంట్రాక్టర్‌కు ఇంత వరకు బిల్లు రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. అధికారుల ఆదేశంతో గ్రామ పంచాయతీ భవనం నిర్మించి ప్రారంభమైనప్పటికీ ఇంత వరకు సదరు కాంట్రాక్టర్‌కు బిల్లు రాలేదు. గ్రామ పంచాయతీ భవనానికి రావాల్సిన బిల్లు వెంటనే చెల్లించాలని సదరు కాంట్రాక్టర్ ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి విజ్ఞప్తి చేస్తున్నారు. వివరాలలోకి వెళితే.., ములుగు మండలంలోని రాంచంద్రాపూర్ గ్రామానికి పంచాయతీ భవనం లేకపోవడంతో పాత భవనంలోనే కార్యాలయం కార్యనిర్వహణ చేస్తుండే వారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు మంజూరు చేయగా, గ్రామానికి చెందిన ఓ కాంట్రాక్టర్ పంచాయతీ భవనాన్ని ఎంతో నాణ్యతాయుతంగా నిర్మించారు. గ్రామ సర్పంచ్ రమా రూప్ సింగ్ ఆధ్వర్యంలో ఏఈ ప్రణీత పర్యవేక్షణలో నిబంధనల మేరకు భవనాన్ని సదరు కాంట్రాక్టర్ మూడు నెలల్లో నిర్మించారు. అన్ని హంగులతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని సెప్టెంబర్ మాసంలో అధికారులు ప్రారంభించారు. అయితే భవన నిర్మాణం పూర్తికాగా సదరు ఇంజనీరింగ్ అధికారి ఎంబీ రికార్డు చేసి ప్రభుత్వానికి నివేదించారు. అయినప్పటికీ ఇంత వరకు బిల్లు రాకపోవడంతో కాంట్రాక్టర్ ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే బిల్లు చెల్లించాలని ఆయన కోరుతున్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**వెంకటాపురం(నూగూరు),డిశంబర్25,ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా సోమవారం నాడు క్రిస్మస్ పర్వ దినం కావడంతో అన్ని ప్రార్థన మందిరాలలో ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు ఇం దులో భాగంగా బోధపురం చర్చిలో సంఘ ఫాస్టర్ కర్ని లూక అద్వర్య ంలో ఆరాధన నిర్వహించి సంఘ సభ్యులకి సందేశాన్ని అందించారు ఏసుక్రిస్తు లోక రక్షకుడు అని అయన ద్వారానే ముక్తి కలుగుతుంది అని శాంతి స్థాపన అయన దారిలో నడిస్తేనే అది సిద్ధిస్తుంది అని లోక పాపాలను కడిగివేయడానికే అయన భూమి మీదకి వచ్చారు అని ప్రపంచంలోని అన్ని దేశాల్లో జరిగే గోప్ప పండుగా క్రిస్మస్ అని గుర్తుచేశారు ఏసుక్రిస్తు మార్గమే సరైన మార్గం అని సందేశాన్ని అందించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్ హాజరైయ్యారు క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసిన అయన అందరూ సంతోషంగా సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు అనంతరం అయన చేతుల మీదుగా సంఘ సభ్యులకి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో ఇస్సాక్, నరేష్, మహేష్, ఇర్మియ, విక్టోరియ, రూతమ్మ, దయావతి, సపోర, కౌశాల్య తదితరులు పాల్గోన్నారు.

## కొత్త గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలి

**-సర్వాయి సర్పంచ్ శారదా చిరంజీవి**

కన్నాయిగూడెం ప్రభాతవార్త: ఏటూరునాగారం మండలంలో తెలంగాణ రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి ధనసరి సీతక్క పర్యటన నేపధ్యంలో భాగంగా కన్నాయిగూడెం మండలం సర్వాయి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆలం శారద చిరంజీవి ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామపంచాయతీలు కావాలని మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేశారు. సర్వాయి గ్రామపంచాయతీకి, చిట్యాల, భూపతిపూర్, గ్రామాలు 15 నుండి 18 కిలోమీటర్ల దూరం ఉండడంతో గ్రామపంచాయతీకి ప్రజలు రాలేకపోతున్నారని, గ్రామాలోని ప్రజలకు అనేక సామాజిక సంక్షేమ పథకాలు తెలియడం లేదని, కాబట్టి వెంటనే సర్వాయి గ్రామపంచాయతీని మూడు గ్రామ పంచాయతీల ఏర్పాటు చేయాలని, ప్రస్తుత గ్రామపంచాయతీ సర్పంచ్ ఆలం శారద చిరంజీవి వినతిపత్రంలో పేర్కొన్నారు.

## ర్త్రాషస్థాయి బాల్‌బ్యాడ్మింటన్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన ఉమ్మడి వరంగల్ జిల్లా బాలికల జట్టు

ప్రభాతవార్త- సుబేదారి: సోమవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి 69వ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్లో ఉమ్మడి వరంగల్ జిల్లా బాలికల జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ఫైనల్స్ లో వరంగల్ జిల్లా జట్టు నిజాంబాద్ జట్టుతో తలబడి ప్రథమ స్థానంలో నిలిచింది. విజేతగా నిలిచిన జట్టుకు ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ సెక్రటరి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఈశ్వర్‌కుమార్, సాంబయ్య, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్‌రావు, స్టేట్ సెక్రటరి రవీందర్‌గౌడ్‌తో పాటు మేనేజర్ కూడా పాల్గొన్నారు.

## నార్లపూర్‌లో క్రిస్టమస్ వేడుకలుకు హాజరైన మంత్రి సీతక్క

**-మంత్రి సీతక్కకీ ఘన స్వాగతం పలికి, సన్మానించిన జిల్లా సీనియర్ నాయకులు**

తాడ్వాయి ప్రభాతవార్త: సోమవారం నీతి, ప్రేమ, కరుణలతో ప్రపంచానికి కొత్త మార్గం నిర్దేశించిన క్రీస్తు జన్మదినం సందర్భంగా తాడ్వాయి మండలం, నార్లపూర్ గ్రామంలో క్రిస్టమస్ వేడుకలకు జిల్లా సీనియర్ నాయకులు థామస్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క హాజరైయ్యారు. మంత్రి సీతక్కని సీనియర్ నాయకులు తుమ్మ థామస్ రెడ్డి శాలువాతో సన్మానించి, చీరె సమర్పించారు. అనంతరం మంత్రి సీతక్క రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్, జిల్లా సీనియర్ నాయకులు, మండల నాయకులు సంకే శ్రావణ్, దారవత్ చందూలాల్ నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షులు మొక్క శ్రీను, సీనియర్ నాయకులు కట్కూరి భాస్కర్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ఏసుక్రీస్తు చల్లని దీవేనలు ప్రజలకు ఉండాలి

**ములుగు జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు**
**తెలిపిన కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్**



**ములుగు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** ఏసు క్రీస్తు దేవుడి చల్లని దీవెనలు ప్రతి ఒక్కరికి ఉంటాయని కాంగ్రేస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని క్రిస్టియన్ సోదర సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ ములుగు జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ ప్రభువు ఏసుక్రీస్తు దయవలన ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వ పాలనలో క్రిస్టియన్‌లు ఎంతో ఆనందంగా జీవిస్తారని, వారి సంక్షేమం కోసం పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. సీతక్క ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందిస్తారని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోని క్రిస్టియన్ లకు మంచి రోజులు వచ్చాయని కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పేర్కొన్నారు.

## ఆది మానవుల సమాధులను అన్వేషించిన యునైటెడ్ వే హైదరాబాద్ టీం



తాడ్వాయి ప్రభాతవార్త: సోమవారం దామెరవాయి గ్రామంలోని సూరుగుండయ్యా గుట్టపై ఉన్న చాలా ఏళ్ల క్రితం నాటి మానవుల సమాధులను కోనేరు యుడ బ్ల్యూహెచ్(యునైటెడ్ వే హైదరాబాద్ టీం) 11 మంది సందరర్శించారు. వారు వాటిని చూసి చాలా బాగా ఉన్నాయని, ఇంత చరిత్ర కలిగిన సమాధులను కాపాడుకోవడం మన బాధ్యత అని, ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేస్తే ఇంకా చాలా మంది పర్యాటకులు వస్తారని వారు పేర్కొన్నారు. వీరితో పాటు కోనేరు సంస్థలో మంగపేట మండలం శ్రీరామ్ నగర్ గొత్తికోయ గూడెంలో టీచర్‌గా పనిచేస్తున్న దామెరవాయి గ్రామానికి చెందిన జోష్న పాల్గొన్నారు.

## మంత్రికి అభినందనలు తెలియజేసిన టిఎన్జీవోస్



ప్రభాతవార్త- సుబేదారి: హనుమకొండ జిల్లా టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నాయకులు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దావాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను వారి స్వగృహంలో కలిసి పెద్ద ఎత్తున సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా అభివృద్దే లక్ష్యంగా ఉద్యోగులు పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కీలకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులకు అనునిత్యం అందుబాటులో ఉంటా వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.

# ప్రజారోగ్యం నీటి పాలు

- శుద్ధి లేదు పర్యవేక్షణ లేదు
- పుట్టగొడుగుల్లా నీటి శుద్ధి కేంద్రాలు

పరకాల-ప్రభాతవార్త :నీరే జీవకోటికి ప్రాణాధారం... మానవుడు త్రాగునీటిపై ఏ మాత్రం అ శ్రద్ధ వహించినా మరుక్షణం రోగాలతో సతమతమవుతాడు. అందుకే పరకాల పట్టణంతో పాటు నియోజకవర్గంలో గ్రామాల్లో ప్రజలు సైతం ప్రతి ఒక్కరు శుద్ధి నీటిని తాగాలని ఆకాంక్షిస్తారు. ఇదే అదునుగా శుద్ధ నీటి ప్లాంటు వెలసి రోజు రోజుకూ విస్తరిస్తున్నాయి. లాభసాటిగా ఉండడంతో కనీస ప్రమాణాలు కూడా పాటించకుండా మినరల్ వాటర్ పేరుతో సరఫరా చేసి ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఫలితంగా మారుమూల ప్రాంతాల వారు సైతం ఈ నీటిని కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి. పరకాల పట్టణంలో 50కి పైగా శుద్ధినీటి ప్లాంట్లు ఉండగా నియోజకవర్గ వ్యాప్తంగా 180 వరకు ఉన్నాయి.

**నిబంధనలిలా....**

శుద్ధజలం ప్లాంటు ఏర్పాటు చేయాలంటే బీఎస్ఐ నుంచి అనుమతి తీసుకోవాలి. ఆహార కల్తీ నిరోధక శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అమ్మకం పన్ను, జిల్లా పరిశ్రమల శాఖతో పాటు స్థానికంగా ఉన్న మున్సిపల్ లేదా పంచాయతీ అధికారుల నుంచి అంగీకార పత్రాలు తప్పనిసరిగా తీసుకోవాలి. ఏడాదికి ఒక్కసారి వాటిని క్రమబద్ధీకరించుకోవాలి. ప్లాంటు ఏర్పాటుకు సొంత భవనం తప్పక ఉండాలి. వాటర్ ఫిల్లింగ్, వాటర్ ప్యూరిఫైడ్ యూనిట్లు ఉండాలి. నీటి శుద్ధి కోసం ఏ మోతాదులో రసాయనాలు కలిశాయో పరీక్ష చేసేందుకు రెండు ప్రయోగశాలలుండి, దానికి కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ పీజీ చదివిన ఇద్దరు నిపుణులుండాలి. వారు నిత్యం నీటిని పరీక్షించిన మీదటనే సరఫరా చేయాలి. రసాయనాలు ఎక్కువగా కలిపితే ఎముకలు బలహీనమయ్యే ప్రమాదం ఉంది. ప్రత్యేకంగా ఒక రిజిస్టర్ నిర్వహిస్తూ దాంట్లో నీటి పరీక్ష వివరాలు నమోదు చేయాలి. ఇండ్లకు నీటిని సరఫరా చేసే క్యాన్‌లను గోరువెచ్చని నీటితో శుభ్రం చేసిన తరువాత శుద్ధజలాన్ని నింపాలి. కానీపై నిబంధనలు ఎక్కడ కూడా పాటించడం లేదు.



**అమలు తీరు ఇలా....**

శుద్ధజలం ప్లాంటు నిర్వహించే వ్యాపారులు ఎలాంటి నిబంధనలు పాటించడం లేదు. నీటిలో వివిధ భౌతిక, రసాయన పదార్థాలను బ్యూరో ఆఫ్ ఇండియన్(బీఎస్ఐ) నిర్ధారిస్తుంది. ఈ సంస్థ నిర్ధారణ మేరకు ఆయా పదార్థాలు నీటిలో ఉంటేనే శుద్ధజలంగా పరిగణించాలి. దీనిని పరిరక్షించాలంటే ప్రతి ప్లాంటు వారు సూక్ష్మ జీవ ప్రయోగశాలను ఏర్పాటు చేసుకోవాలి. గ్రామాల్లో నిర్వహించే ప్లాంటు నిర్వాహకులు, ఈ విషయాలు పాటించకపోవడం శోచనీయం, డీఫ్లోరైట్ వాటర్ ప్లాంట్‌ను కొనుగోలు చేసి తద్వారా నీటిని క్యాన్‌లలో నింపి మినరల్ వాటర్ పేరుతో అమ్ముకాలు చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టి ప్రజారోగ్యం కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# యేసు క్రీస్తు చూపిన మార్గాలు అనుసరణీయం

- ప్రతి వ్యక్తికి ప్రేమానురాగాలు పంచేది క్రిస్మస్
- పరకాల కోర్టు ఏజీపీ పెండల భద్రయ్య

**పరకాల, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

మానవాళికి యేసు క్రీస్తు చూపిన కరుణ, ప్రేమ, దయ మార్గాలు ఎప్పటికీ ప్రతి వ్యక్తికి అనుసరణీయమని పరకాల కోర్టు ఏజీపీ పెండల భద్రయ్య అన్నారు. సోమవారం పరకాల బస్‌స్టేషన్ సెంటర్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ఫాస్టర్ మామిడి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో క్రిస్‌మస్ కేక్‌ను భద్రయ్య కట్ చేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు, క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏజిపి భద్రయ్య మాట్లాడుతూ ప్రపంచ మానవాళి



శాంతి, సంతోషాల కోసం క్రీస్తు చూపిన కరుణ, దయ, ప్రేమను అందరికి పంచాలని వారు చూపిన మార్గంలో ప్రయాణించాలన్నారు. అందరిసుఖసంతోషాలు సమాజ అభివృద్ధికి దోహదమని అన్నారు. క్రీస్తు ప్రవచించిన విధంగా తోటివారికి సహాయ పడడంలోనే దైవత్వం ఉందని తెలిపారు. సమాజంలో ఆయన చూపిన కరుణ, జాలి, ప్రేమ మార్గాన్ని అందరు అనుసరించాలన్నారు. తోటి వారిపై గౌరవం దయ కల్గి ఉండాలని సూచించారు. యేసు క్రీస్తు కొందరికే కాదు అందరికి రక్షకుడన్నారు. సర్వ సృష్టికి సమాధానం అందించడమే మన బాధ్య అని యేసు ప్రేమ స్వరూపి అని మనకోసమే మరణించాడన్నారు. మన కోసం మతాలను సృష్టించేందుకు రాలేదన్నారు. ఆయనపై విశ్వాసం ఉంచితే నిత్య జీవం ఇస్తాడని చెప్పారు. సాధారణంగా క్రైస్తవులు బయంతో ఉంటారని, ప్రేమతో ఉండటం లేదన్నారు. దేవుడు గురించి తెలిసిన వారికిభయం ఉండన్నారు. లోకాన్ని రక్షించడానికే యేసు ప్రభువు భూమి మీదకు వచ్చారన్నారు. ప్రతి ఒక్కరు యేసు మార్గంలో నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మార్త రఘుపతిగౌడ్, బండి సదానందంగౌడ్, శనిగరం నవీన్, నల్లెల అనిల్‌కుమార్, చిలువేరు మనోహర్, డేన్ని, మహేష్, అరవింద్, హేమంత్ పాల్గొన్నారు.

# అటల్ బిహారి వాజ్‌పేయి సేవలు మరువలేనివి

- మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

**పరకాల, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

దేశానికి వాజ్‌పేయి చేసిన సేవలు మరువలేనివని, అద్భుత నాయకత్వం అందించారని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి కొనియాడారు. సోమవారం మాజీ భారత ప్రధాని అటల్‌బిహారి వాజ్‌పేయి 99వ జయంతి సందర్భంగా స్థానిక సివిల్ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు. అనంతరం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వాజ్‌పేయి చిత్రపటానికి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాజ్‌పేయి విద్య, వైద్యం, న్యాయం తప్ప ఏవి కూడా ఉచితంగా ఉండకూడదని నమ్మిన వ్యక్తి, ఆయన జీవితం ఆదర్శం అని, అధికారం కంటే ఆదర్శాలు గొప్పవని నిరూపించిన త్యాగశీలి అని కొనియాడారు. అంత్యోదయ కార్డుకు ఆజ్యం పోసిన మహాపురుషుడు అని, ప్రభుత్వ పథకాలు ప్రతి వ్యక్తికి అందినప్పుడే నిజమైన స్వతంత్ర్యం వచ్చినట్లు అని చెప్పిన మహానేత అటల్‌జి అన్నారు. అటల్‌జీ మౌలిక సౌకర్యాల కల్పన, విద్య, విదేశీ విధానంలో తనదైన ముద్రవేశారని,



భారత్‌ను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో ఆయన కృషి శ్లాఘనీయం అన్నారు. భారత దేశ పరిరక్షణలో భాగంగా ఎన్నో కీలకమైన నిర్ణయాలు తీసుకోవడంలో కూడా ఆయనకు ఆయనే సాటిగా గుర్తింపు ఉందన్నారు. దేశ ప్రయోజనాలకు, ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అందులో భాగంగా జాతీయ రహదారులు నిర్మించారని, లోహార్ పర్యటన చేసి శత్రుదేశాలకు స్నేహ సందేశం ఇస్తూ అణు ప్రయోగం చేసి ప్రపంచ దేశాలకు మన దేశ గొప్పతనం తెలియజేశారన్నారు. 2015లో ఆయనను భారతరత్నతో గౌరవించారు. ఆయన ఆశలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్, నాయకులు దుబాసి వెంకటస్వామి, సిరంగి సతీష్‌కుమార్, మంతెన సంతోష్, ఉపాధ్యక్షులు సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, దంచనాల సత్యనారాయణ, మారేడుగొండ భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆసరాగా ప్రేమ- కరుణ సేవా సంస్థ!

- పేదలకు వస్త్రాలు పంపిణి



**పరకాల, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

పరకాల పురపాలక సంఘం పరిధిలోని 2వ కౌన్సిలర్ పరిధిలోని చర్చి ఆవరణలో ఆదివారం పేదలకు ప్రేమ- కరుణ సేవా సంస్థ వస్త్రాలను పంపిణి చేసింది. ఆ నిరుపేదలకు చీరలు, దుప్పట్లు ఆ సేవా సంస్థ చైర్మన్ బొచ్చు దిలీప్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుంచి నిరుపేద కుటుంబాలకు చెందిన వితంతువులు, వికలాంగులకు, వృద్ధులకు వస్త్రాలు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో వంద మందికి పంపిణి చేయడం జరిగిందని చెప్పారు. సంస్థ పేదలకు ఎలాంటి కష్టాలు వచ్చినా ముందుండి ఆదుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ మంద ఏలియా, ఫాస్టరమ్మ, సిస్టర్ లూథియా, సంస్థ సేవకులు, బొచ్చు రమేష్, సాయి, సంపత్, కార్తిక్, రాజశేఖర్, కళ్యాణి, ఒంటేరు రాజు, ముక్క శాంతికుమార్, సమ్మక్క, ఒదేలు తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధిపై అసిస్టెంట్ ప్రొఫేసర్ స్మిత బహుళ పరిశోధన

**పరకాల, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



జయముఖి కళాశాల ఔషధ విజ్ఞానంలో అసిస్టెంట్ ప్రొఫేసర్ టి.స్మిత బహుళ ఔషధ నిరోధక ఊపిరితిత్తుల క్షయ వ్యాధిలోని క్లినికల్ ప్రొఫైల్, చికిత్స సవాళ్ల అంచనా అనే అంశంపై తన పరిశోధన పత్రాన్ని విజయవంతంగా సమర్పించిన ందుకు ప్రతిష్టాత్మకమైన ఘనత సాధించారు. త పిహెచ్‌డి కార్యక్రమంలో ఔషధ విజ్ఞాన శాఖలో ప్రత్యేకత కలిగి. విశాఖపట్నంలోని గీతం విశ్వవిద్యాలయంలోని డాక్టర్ ఓ ప్రభాకర్ పర్యవేక్షణలో ఆమె ఈ పరిశోధన చేపట్టారు. ఆమె పరిశోధనలో, రోగులు, ఇప్పటికీ చికిత్స యొక్క కావాల్సిన వ్యవధితో పాటు ఔషధాలను క్రమం తప్పకుండా తీసుకోవడంలో నిర్లక్ష్యంగా ఉన్నారని వెల్లడించింది. టిబి బాధితులు ఇప్పటికీ సామాజిక కించనీ, మానసిక వేదన, కుటుంబ మద్దతు లేమితో బాధపడుతున్నారని కూడా ఆమె గుర్తించారు. అదేవిధంగా, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్యులు ఆధునిక నిర్ధారణ పరికరాలను ఉపయోగించకుండా రోగులు సులభంగా లభించే పారామీటర్ల ద్వారా టీబీ ఇన్ఫెక్షన్ తీవ్రతను అంచనా వేయడానికి సహాయపడే ఊహించే స్కోర్ వ్యవస్థను ఆమె అభివృద్ధి చేశారు. రోగులు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడంలో సహాయపడే పరిశోధనను ఎంచుకోవడంలోనూ ఆమె ఆసక్తిని కనబరిచారు. ఈ సందర్భంగా జయముఖి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు ఆమెను అభినందించారు.

## కార్మిక వ్యతిరేక సంఘాలను తిరస్కరించాలి

**భూపాలపల్లి, డిసెంబర్25, ప్రభాతవార్త**

కార్మిక వ్యతిరేక సంఘాలను సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తిరస్కరించాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ కార్మికులను కోరారు. సోమవారం భూపాలపల్లి ఏరియాలోని జీఎం కార్యాలయంలో విప్లవ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి చక్రంలో సుత్తి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లాభాలతో నడుస్తున్న సింగరేణిలో భూగర్భ గనుల మూసివేత విచ్చల విడిగా సాగుతుందని, ఒకప్పుడు సింగరేణి పరిశ్రమలో 1 లక్షా 16 వేల మంది కార్మికులుండగా 64 భూగర్భ గనులను 22కు కుదించారని ఆరోపించారు. లాభాల బాటలో పయనిస్తున్న సింగరేణి పరిశ్రయ మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని ఇందుకు జాతీయ కార్మిక సంఘాల విధానాలే కారణమని అన్నారు. సింగరేణిలో భూగర్భ గనులు, పరిశ్రమ రక్షణ, ప్రవేటీకర వ్యతిరేకంగా సంస్థను కాపాడుకోవటం కార్మికుల తక్షణ కర్తవ్యమని అన్నారు. ఈ ఎన్నికల్లో విప్లవ కార్మిక సంఘాలను గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కరోనా కలకలం

**మొదటి పేజి తరువాయి :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు కరోనా భారిన పడ్డారు. మొదట ఆకుటుంబంలోని వృద్ధురాలికి కోవిడ్ నిర్ధారణ అవ్వగా, కుటుంబంలోని మిగతా నలుగురు కూడా ఆర్టీపీసీఆర్ టెస్టులు చేయించుకున్నారు. ఆనలుగురికి కోవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. దీంతో ఐదుగురిని ఇంట్లోనే అధికారులు ఐసోలేషన్‌లో ఉంచారు. పూర్తి వివరాల మేరకు..గాంధీనగర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు అనారోగ్య సమస్యతో హన్మకొండలోని ఒప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈక్రమంలో వజ్రానికి జ్వరం తగ్గకపోవడంతో రక్త పరీక్షలు నిర్వహించగా కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఈసందర్భంగా వృద్ధురాలిని ఐసో లేషన్‌కి తరలించి వృద్ధురాలి కుటుంబ సభ్యు లకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించగా నలుగురి కుటుంబ సభ్యులకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు వైద్యులు సూచించారు. కరోనా భారిన పడ్డ ఐదుగురి ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి మధుసూదన్ తెలిపారు. సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని, పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు మాస్కులు తప్పనిసరిగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలో ఎవరికైనా జ్వరం భారిన పడినట్లయితే ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యులు మందులను అందజేస్తారని తెలిపారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని మంత్రికి ఎస్టీయు వినతి

### ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి
### ఎస్టీయు జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్
### ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్

*ములుగు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా కేంద్రంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ను ఎస్టీయు ములుగు జిల్లా పక్షాన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్, ఏళ్ల మధుసూదన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి, కేజీబీవి ఉద్యోగుల సమస్యల సాధనకు తగు చర్యలు తీసుకోవాలని ప్రాతినిధ్యం చేయడం జరిగింది. అదే విధంగా రాష్ట్రంలోని కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కు ఈ నెల వేతనాలు ఇప్పటి వరకు జమ కాలేదని మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లగా ఆమె తక్షణమే స్పందించి రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి తో ఫోన్‌లో మాట్లాడి విషయం తెలుపగా రెండు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా కార్యవర్గ సభ్యులు మంకిడి రవి, జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, ఎంపీపీఎస్ వెంకటాపూర్ ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ సోదరులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### -డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్

*మరిపెడ,డిసెంబర్25,ప్రభాతవార్త*



నూతనంగా రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం క్రిస్టియన్ సోదరులకు అండగా ఉంటూ క్రిస్మస్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తూ వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటి కేంద్రంలోని బేతేలు ప్రార్ధన మందిరంలో పాస్టర్ ఎస్ దావీదు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే రామచంద్రునాయక్ దంపతులు ముఖ్య అతిధులుగా హాజరై మహిళలకు చిరెలను పంపిణీ చేశారు. యేసుప్రభు నియోజకవర్గ ప్రజలను ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో తులతూగాలని వేడుకున్నట్లు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో క్రిస్మస్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. అన్ని మతాలను సమపాలనలో పరిపాలించే రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. ఈ వేడుకల్లో పాస్టర్లు జ్యోతి, బాబు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*కురవి,డిసెంబర్25,ప్రభాతవార్త*



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్క రించుకొని మండల కేంద్రంతో పాటు మండలం లోని పలు గ్రామాల్లోని చర్చి లల్లో వేడుకలను ఘనంగా నిర్వ హించు కున్నారు. ఇందులో భాగంగా మండలం లోని రాజులో గ్రామంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ పాల్గొని కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నాపెద్ద తారమ్యం లేకుండా ప్రతి ఒక్కరు వేడుకలను అంగరంగ వైభవంగా జరపుకోవాలన్నారు. అనంతరం సిరికొండ చలపతిరావు ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బండి శ్రీనివాస్, అంబటి వీరభద్రంగౌడ్, నారాయణ రాజేంద్రకుమార్, రామునాయక్, ఎర్ర నాగేశ్వర్‌రావు, మేక దామోదర్‌రెడ్డి, బాలగాని శ్రీనివాస్‌గౌడ్, అవిరే మోహన్‌రావు, బాదే వీరభద్రం, రాజులు గ్రామపార్టీ అధ్యక్షుడు బద్దెల సంజీవరెడ్డి, గ్రామయూత్ అధ్యక్షుడు కొరుపు వెంకటేష్, మాజీ సర్పంచ్ మాదగాని వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌కు స్వల్ప అస్వస్థత

### -కరోనా పరీక్ష చేయనున్న వైద్యులు

*ప్రభాతవార్త-బాలసముద్రం:*



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వల్ప అస్వస్థతకు గురయ్యారు.జ్వరంతో బాధ పడు తున్న సీఎం రేవంత్ ప్రస్తుతం ఇంటిపట్టునే ఉన్నారు.ఈ నేపథ్యంలో ఆయన నివాసానికి చేరు కున్న వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. జలుబు, దగ్గుతో కూడా ఇబ్బంది పడుతున్న రేవంత్‌కు వైద్యులు ఆర్టీపీ సీఆర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు సమాచారం.

## అయ్యప్ప స్వామి శోభాయాత్రలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

*ప్రభాతవార్త-బాలసముద్రం:*



వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్ పడమర కోటలో సోమవారం అయ్యప్ప స్వామి శోభాయాత్రలో రాష్ట్ర దేవా దాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్‌ని ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్‌బాబు

*కాటారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని విలాసాగర్ యూత్ కాంగ్రెస్ నాయకులు పూసాల శశికాంత్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈకార్యక్రమంలో అట్టెం సత్తయ్య, పప్పుల రాజయ్య, తెప్పల అరవింద్, తెప్పల తరుణ్, వెన్నప రెడ్డి రవికాంత్, మంచినీళ్ల మధూకర్, మంచినీళ్ల సంతోష్, మంచినీళ్ల రాకేష్, మురుకుట్ల స్వామి ఉన్నారు.

## మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### -వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎస్సార్

*గణపురం, డిసెంబర్ 25, ప్రభాతవార్త*



మండలంలోని చర్చిలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గత రెండు రోజుల ముందునుండే గ్రామాలలోని చర్చిలలో పండుగ వాతావరణం నెలకొంది. క్రిస్మస్ వేడుకలలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రిసిటీ విభాగం వైస్ ఛైర్మన్ దూడపాక శంకర్, మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి చోటమియా, మత్స్యశాఖ ఛైర్మన్ మునగాల రమేష్, మండల సీనియర్ నాయకులు వడ్లకొండ నారాయణ గౌడ్, తాళ్లపెల్లి భాస్కర్ రావు, గుజ్జ గంగాధర్ రావు, ఆమమిడి నరసింహ స్వామి, పెండ్యాల సాంభయ్య, బుర్ర రాజగోపాల్, హనుమంతు, దూడపాక దుర్గయ్య, పోశాల మహేష్ గౌడ్, నేరెళ్ల రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ, వార్డు సభ్యులు మంద అశోక్, గంధం ఓధాకర్, యూత్ నాయకులు మాదాసు వరుణ్ గౌడ్, కార్తీక్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలసిన గిరిజన, ప్రజా సంఘాల నాయకులు

*మహబూబాబాద్,డిసెంబర్25,ప్రభాతవార్త*

ఇటీవల రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో గెలుపొంది మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సీతక్కను సోమవారం మహబూబాబాద్‌కు చెందిన గిరిజన, ప్రజాసంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వివరించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని హామి ఇచ్చినట్లు వారు తెలిపారు. మంత్రిని కలసిన వారిలో గిరిజన సామాజిక చైతన్యవేదిక వ్యవస్థాపక అద్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్, ఎల్.హెచ్.ఎపిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్, 10వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీను, నాయకులు భూక్య బాలాజీ, హత్తిరాంనాయక్ తదితరులు ఉన్నారు.



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

**నడికూడ,ప్రభాతవార్త:**

పరకాల నియోజక వర్గం నడికూడ మండలం లోని రాయపర్తి,పులిగిల్ల,నర్సక్కపల్లి గ్రామాలలో చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎమ్మెల్యేతో పాటు ఫాస్టర్స్ క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఇందులో భాగంగా రాయపర్తి గ్రామంలో నిరుపేద క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ క్రీస్తు బోధనలైన శాంతి, ప్రేమ మార్గాలను పాటిస్తూ ప్రజలందరూ ప్రశాంతంగా జీవనం సాగించాలని అన్ని మతాలను గౌరవించడం మన సంస్కృతి అని



మానవత్వంతో జీవించడం మనిషి లక్షణం అని కొందరు స్వార్థ బుద్ధితో మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని అది సబబు కాదని కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల మతాల వారిని గౌరవిస్తుందని అన్నారు.మీ అందరి ప్రార్థనల వల్ల తాను ఎమ్మెల్యేగా గెలి చానని మీకు అండదండగా ఉండి ఆర్థిక సామాజిక అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అందరూ బాగుండాలని అందులో మన ముందాలని మీకు సేవ చేసే భాగ్యం నాకు కల్పించి నందుకు దన్యవాదాలు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులతో పాటు పరకాల మండల కాంగ్రెస్ పార్టీ మండల ప్రజాప్రతి నిదులు, పరకాల,నడికూడ మండల అధ్యక్షులు దేవేందర్‌రెడ్డి. దేవేందర్ గౌడ్, సీనియర్ నాయకులు పర్నెం మల్లారెడ్డి, సంపత్‌రెడ్డి, చర్లపల్లి సర్పంచ్ చాడా తిరుపతి రెడ్డి, నాయ కులు, కార్యకర్తలు,క్రైస్తవ కుటుం బాలు, సంఘం పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# శాంతిదూత కరుణామయుడు యేసు ప్రభు

**- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*నర్సంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

ప్రపంచ మానవాలికి శాంతిదూత కరుణామయుడు యేసు ప్రభువు అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేట ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో నర్సంపేట క్రిస్టియన్స్ సోదరుల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించగా నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ సభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ యేసు ప్రభు శాంతి దూత అని ప్రజలందరిపై వారి ఆశీర్వాదం ఉండాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఈ ప్రాంత అభివృద్ధికి ఆ యేసు క్రీస్తు దీవెనలు ఉండాలని నియోజకవర్గ ప్రజలందరికి క్రిస్మస్ వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు దండెం రతన్‌కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగంగౌడ్, ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షులు కటారి ఉత్తంకుమార్, సునీల్, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, బైరి మురళి, పురుషోత్తం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో....**

మండలంలో క్రిస్మస్ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని అశోక్‌నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి తక్కళ్లపెల్లి రవీందర్‌రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్‌గౌడ్,



మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జాడి అచ్యుతం, నర్సంపేట పట్టణ కార్యదర్శి గొర్రె నవీన్, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు జాడి వెంకటేష్, ఈసం నర్సయ్య పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

మండలంలోని అన్ని గ్రామాలలో క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ వేడుకలు క్రిస్టియన్ సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చితో పాటు నారక్కపేట గ్రామంలోని చర్చిలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని కేక్ కట్ చేయడంతో పాటు మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, అహింస అనే విధానంతో ప్రజలందరు సమానత్వంతో జీవించాలని యేసు క్రీస్తు బోధించాడని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా చర్చిల ఫాస్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ప్రభావితం చేశాయి

**క్రీస్తు జీవన గమనం అందరికీ ఆదర్శం**
**ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు**
**మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

క్రిస్మస్ పండుగ సందర్భంగా వరంగల్ లేబర్ కాలనీలో ఏసుకృప బాప్టిస్ట్ ప్రార్ధన మందిరం, సిబిసి చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, కరుణ, సేవాగుణం, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవన గమనం నేటి అందరికీ ఆదర్శనీయం, ఆచరణీయమని అన్నారు. ఏసు నామంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, మానవత్వాన్ని చాటే ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ఎంతో ప్రభావితం చేశాయన్నారు. ఆ ఏసయ్య



ఆశీస్సులతో కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. పదవులు, అధికారం తాత్కాలికమని, అవి ఉన్నా లేకున్నా ప్రజల వెంటే నేడు ఎప్పుడు ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరీ, సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్లు వస్కుల బాబు, సుంకర శివ, చర్చి ప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మంత్రికి పట్టుచీర బహుకరించిన దేవీ నవరాత్రి ఉత్సవ సభ్యులు

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

వరంగల్ మహానగరం కరీమాబాద్‌లోని రామస్వామి గుడి వద్ద జరిగిన అయ్యప్ప పడిపూజకు హాజరైన రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు సోమవారం దేవీ నవరాత్రి ఉత్సవ సభ్యులు కొడం శివకృష్ణ, శైలజ దంపతుల ఆధ్వర్యంలో పట్టుచీర, గాజులు బహుకరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ రమేష్, గోపాల్, నవీన్ రాజ్, కత్తెరశాల శ్రీధర్, అత్తర్, కత్తెరశాల వేణు గోపాల్, నరేష్, రాజు, వీరన్న, విజయ లక్ష్మీ, ఉమ, ప్రభ, సుధాకర్, సురేష్, తదితరులు పాల్గొ న్నారు.



వరంగల్ వార్త

## మంత్రికి పట్టుచీర బహుకరించిన దేవీ నవరాత్రి ఉత్సవ సభ్యులు

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*



వరంగల్ మహానగరం కరీమాబాద్‌లోని రామస్వామి గుడి వద్ద జరిగిన అయ్యప్ప పడిపూజకు హాజరైన రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు సోమవారం దేవీ నవరాత్రి ఉత్సవ సభ్యులు కొడం శివకృష్ణ, శైలజ దంపతుల ఆధ్వర్యంలో పట్టుచీర, గాజులు బహుకరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ రమేష్, గోపాల్, నవీన్ రాజ్, కత్తెరశాల శ్రీధర్, అత్తర్, కత్తెరశాల వేణుగోపాల్, నరేష్, రాజు, వీరన్న, విజయలక్ష్మి, ఉమ, ప్రభ, సుధాకర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా మహమ్మద్ ఇక్బాల్

**శుభాకాంక్షలు తెలిపిన అధికారులు**


*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*



తెలంగాణ రాష్ట్ర తహసీల్దార్స్ అసోసియేషన్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా వరంగల్ తహసీల్దార్ ఎండి.ఇక్బాల్ ఎన్ని య్యారు. అదేవిధంగా ఆర్గనైజింగ్ సెక్రట రీగా వరంగల్ జిల్లా అయినవోలు తహ సీల్దార్ కె.విక్రమ్ కుమార్ నియ మితుల య్యారు. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర సంఘం ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రత్యేక స్థానం కల్పించారు. రాష్ట్ర నాయకులు లచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా రాములు, సెక్రటరీగా పూల్ సింగ్, పాక రమేష్‌లను నియమిస్తూ అదే విధంగా అసోసియేట్ ప్రెసిడెంట్‌గా మహ్మద్ ఇక్బాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా విక్రమ్ కుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా పలువురు ఉన్నతా ధికారులు, అధికారులు ఎండి.ఇక్బాల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఏ గండ్ర సత్తన్న

*భూపాలపల్లి, డిసెంబర్25, ప్రభాతవార్త*



క్రిస్మస్ పండుగ సందర్భంగా భూపాలపల్లి పట్టణంలో పలు చర్చీలలో జరిగిన కార్యక్రమాల్లో ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. పట్టణంలోని సుభాష్‌కాలనీ, రాంనగర్, కాసీంపల్లి, కాకతీయకాలనీలలో గల చర్చీలలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అప్పం కిషన్, ఫ్లోర్ లీడర్, 16 వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంఎల్ఏ

*భూపాలపల్లి, డిసెంబర్25, ప్రభాతవార్త*

క్రైస్తవుల ఆరాధ్యదైవం ఏసుక్రీస్తు ప్రభువు జన్మదినం పురస్కరించుకొని భూపాలపల్లి పట్టణంలోని సీయోను ప్రార్ధన మందిరం, బేతస్తు మందిరంలో వేడుకలు నిర్వహించగా మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రైస్తవ మత పెద్దలు, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, నాయకులు బుర్ర రమేష్, కౌన్సిలర్ నూనే రాజు, జక్కం రవికుమార్, కటకం జనార్ధన్, బుర్ర రాజుగౌడ్, కట్ల పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ జన్మభూమి పూజిత అక్షింతల వితరణ కార్యక్రమం



**కొడకండ్ల, డిసెంబరు 25 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలోని మార్కండేయ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందాల చందర్ బాబు మాట్లాడుతూ జనవరి 1వ తేదీనుంచి 15వ తేదీ వరకు రాయపరినత మండలంలోని ప్రతి గ్రామంలోని ప్రతి కుటుంబానికి శ్రీరామ పూజిత అక్షింతలను వితరణ చేయడం జరుగుతుందని, జనవరి 22 సోమవారం శుభదినాన అయోధ్య శ్రీరామ జన్మభూమిలో నిర్మిస్తున్న నూతన మందిరంలో కింది అంతస్తులోని గర్భగుడిలో శ్రీబాల రాముని నూతన విగ్రహ ప్రాణప్రతిష్ఠ గావించబడుతుందన్నారు. ఈ సందర్భంగా అయోధ్యలో అపూర్వమైన ఆనందకరమైన వాతావరణం నెలకొని ఉందని, ఆరోజున మనంకూడా ప్రాణప్రతిష్ఠ శుభముహూర్త సమయానికి ముందే ఉదయం 11గంటలనుంచి మధ్యాహ్నం ఒంటిగంట మధ్య మనకు దగ్గరలోని ఏదైనా దేవాలయంలో చుట్టుపక్కల ఉన్న హిందూ బంధువులతో కలిసి భజన కీర్తనలు నిర్వహించాలని, టెలివిజన్ లేదా డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేసుకుని శ్రీ బాలరాముని నూతన విగ్రహ ప్రాణప్రతిష్ఠ ప్రత్యక్ష ప్రసారాన్ని సామూహికంగా వీక్షిద్దాం అని తెలిపారు. కార్యక్రమంలో ఆలయంలోనే జరపాలని సకల దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి ఆలయంలో ఉన్న దేవీ దేవతల భజన, కీర్తన, పూజ, హారతి మొదలైనవి చేయాలన్నారు. తరువాత శ్రీరామ జయ రామ జయజయ రామ అనే విజయ మహామంత్రమును అందరు కలిసి సామూహికంగా 108సార్లు జపించాలన్నారు. వీటితోపాటు హనుమాన్ చాలీసా, సుందరకాండ, రామరక్షాస్తోత్రం వంటివి పారాయణం చేయవచ్చునని, మొత్తం వాతావరణాన్ని సాత్వికంగా, రామమయంగా మార్చాలన్నారు. ప్రాణప్రతిష్ఠ రోజున సాయంత్రం సూర్యాస్తమయం తరువాత దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి ఇంటిముందు కనీసం ఐదు దీపాలు వెలిగించాలన్నారు. ఇంటిని విద్యుత్తు దీపాలతో అలంకరించాలన్నారు. విశ్వవ్యాప్తంగా కోట్లాది ఇళ్లలో దీపోత్సవ పండుగ జరగాలన్నారు. జనవరి 22తరువాత అనుకూలమైన సమయంలో కుటుంబ సమేతంగా భగవాన్ శ్రీబాలరాముని, నూతన మందిరంను దర్శించుకునేందుకు అయోధ్యకు రావాల్సిందిగా ఆహ్వానించారు. కార్యక్రమంలో స్థానిక భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

## భక్తులతో పోటెత్తిన శ్రీ సోమేశ్వర ఆలయం



**పాలకుర్తి, డిసెంబరు 25 ప్రభాతవార్త :**
పాలకుర్తి మండలకేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తులతో సందడిగా మారింది. సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచినచన భక్తులు స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న పరిశీలించారు.

## అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన రఘునాథపల్లి

**రఘునాథపల్లి, డిసెంబరు 25 ప్రభాతవార్త :**
అయ్యప్ప నామస్మరణతో రఘునాథపల్లి మండలకేంద్రం మార్మోగింది. సోమవారం జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు, స్థానిక జడ్పీటీసీ బొల్లం అజయ్ ఆధ్వర్యంలో అయ్యప్ప విగ్రహం ఊరేగింపు నగర సంకీర్తన అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివునికి ప్రీతిపాత్రమైన కార్తీకమాసంలో కఠిన నియమ నిష్టలతో అయ్యప్ప దీక్షలు చేపట్టడం జన్మజన్మల పుణ్యఫలం అని గురుస్వాములు అన్నారు. ఆధ్యాత్మిక చింతన స్వామివారి విగ్రహం ఊరేగింపు మహోత్సవం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలపై అయ్యప్పస్వామి వారి కృప చల్లని చూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం జడ్పీటీసీ అజయ్ స్వగృహంలో స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలు గ్రామాల అయ్యప్పస్వాములు, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు

**జనగామ టౌన్, డిసెంబరు 25 ప్రభాతవార్త :**



జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలలో సోమవారం క్రిస్మస్ పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయా మండలాలు, గ్రామాలలోని చర్చిలలో యేసుక్రీస్తు జన్మదినం పురస్కరించుకుని కలర్‌ఫుల్ లైటింగ్‌తో అలంకరించి యేసుక్రీస్తు పశువుల పాకలో పుట్టిన చిత్రాలతో పాటు దేవదూతలు, యేసుక్రీస్తును చూడడానికి తూర్పుదేశం నుంచి వచ్చిన జ్ఞానుల చిత్రాలను భక్తులు తిలకించే విధంగా ఏర్పాటు చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్‌చేసి ఒకరినొకరు అప్యాయంగా శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా పేదవారికి నూతన దుస్తులను అందచేయడంతోపాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. యేసుప్రభువును కొలుస్తూ భక్తుల ఆరాధనలు, దైవభక్తిగీతాలు, కీర్తనలు అలరించాయి. ఈసందర్భంగా ఫాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరిస్తూ క్రీస్తు చూపిన శాంతి, ప్రేమ మార్గాన్ని ప్రతీ ఒక్కరూ ఆచరించాలని, ఆయన చేసిన హితబోధ ప్రపంచ మానవాళికి అనుసరణీయమని, అందరూ క్షమాగుణం, సేవాభావంతో మెలగాలని సందేశాన్ని అందిస్తూ శుభాకాంక్షలు తెలియచేశారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**పాలకుర్తి, డిసెంబరు 25 ప్రభాతవార్త :**
పాలకుర్తి మండలకేంద్రంలో కుటుంబ సభ్యులందరికి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలియచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ శాంతి, సంతోషం, త్యాగం, ప్రేమ, కరుణకు తార్కాణంగా మనమంతా కులమత ప్రాంతాలకు అతీతంగా క్రిస్మస్ పర్వదినం జరుపుకుంటామని, క్రీస్తు జీవన గమనం నేటికి అందరికి ఆచరణీయం అని, సాటి మనుషులపై ప్రేమ నిస్సహాయులపట్ల కరుణ, ఆకాశమంతటి సహనం, అవధుల్లేని త్యాగం, శాంతియుత జీవనం వంటివి మానవాళికి క్రీస్తు ఇచ్చిన మహోన్నత సందేశాలు, క్రీస్తు బోధనలు ఎప్పటికి మనుషులందరినీ మంచి మార్గంలో నడిపిస్తాయని, క్రీస్తు సందేశాన్ని అర్థం చేసుకుని అంతా ఐకమత్యంతో మెలగుతూ ఎదుటివారిని క్షమించే గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. యేసుకీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగ రోజున సంతోషంగా అహ్లాదకర వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే కడియంను కలిసిన సీపీఐ పార్టీ నాయకులు

**రఘునాథపల్లి, డిసెంబరు 25 ప్రభాతవార్త :**
ఇటీవల జరిగిన సాధారణ శాసనసభ ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా కడియం శ్రీహరి గెలుపొందిన సందర్భంగా సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు, మండల సీపీఐ పార్టీ ప్రధాన కార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ముప్పిడి ఎల్లయ్య, చాడ ఎల్లయ్య, ఉడుముల జయమ్మ, తోడి శ్రీనివాస్, కంబాల వెంకన్న, మడికంటి సోమయ్య, చిట్యాల ఉప్పలయ్య, జెనిగల అంజయ్య, బిరు నాగేష్, బాల్నే ఉదయ్, గొరిగె సోమయ్య, లింగాల రాములు, తుడి రేసుబాబు పాల్గొన్నారు.



## తరిగొప్పులలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**తరిగొప్పుల, డిసెంబరు 25 ప్రభాతవార్త :**
తరిగొప్పుల మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాలు, పల్లెల్లోని చర్చిలలో క్రైస్తవులు సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలకేంద్రంలోని సెంటినరీ తెలుగు బాప్టిస్టు చర్చిలో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో క్రైస్తవులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కేక్ కట్‌చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. యేసుప్రభువును కొలుస్తూ భక్తుల ఆరాధనలు, దైవభక్తిగీతాలు, కీర్తనలు అలరించాయి. ఈసందర్భంగా ఫాస్టర్ పీటర్ ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరిస్తూ క్రీస్తు చూపిన శాంతి, ప్రేమ మార్గాన్ని ప్రతీ ఒక్కరూ ఆచరించాలని, ఆయన చేసిన హితబోధ ప్రపంచ మానవాళికి అనుసరణీయమని, అందరూ క్షమాగుణం, సేవాభావంతో



మెలగాలని సందేశాన్ని అందిస్తూ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దేవదానం, సత్యానందం, నవీనన, జీవరత్నం, ప్రసాద్, మహిళలు, క్రీస్తు విశ్వాసకులు తదితరులు పాల్గొన్నారు.

## దూడల దాడిపై అటవీశాఖ అధికారుల జాగ్రత్తలు

**తరిగొప్పుల, డిసెంబరు 25 ప్రభాతవార్త :**
మండలంలోని బర్రె దూడలను కొద్దిరోజులుగా రాత్రిళ్లు చంపివేస్తున్న గుర్తుతెలియని అడవి జంతువు దాడిపై అటవీశాఖ అధికారులు సోమవారం రైతులకు తగు సూచనలు, జాగ్రత్తలు తెలియచేశారు. ఈ సందర్భంగా జనగామ ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్ కొండల్‌రెడ్డి సూచనమేరకు డీవైఆర్‌ఓ ఇజాజ్ అహ్మద్ మాట్లాడుతూ లేత బర్రెదూడలను లక్ష్యంగా చేసుకుని చంపివేస్తున్న అటవీ జంతువు దాడి విధానాన్ని చూస్తే అది హైనా తెలివిగల జంతువు అని, వలలో చిక్కే దాఖలాలు చాలా తక్కువ అని, మనుషులపై దాడిచేయదని, రైతులు లేత బర్రెదూడలను సాధ్యమైనంత వరకు ఇంటివద్ద కట్టివేయాలని, లేనిచో రాత్రిళ్లు టపాసులతో పెద్దశబ్ధం చేసినచో ఆయా పరిసర ప్రాంతం నుంచి పారిపోతుందని తగు సూచనలు చేశారు. ఒకవేళ దాడిచేసిదూడలను చంపివేసినచో వాటిని పశువైద్యాధికారులచే పోస్టుమార్టం నిర్వహించి గ్రామపంచాయతీ ద్వారా వాల్యుయేషన్ పత్రాలు, ఒక ఫోటో జతచేసి జనగామ రేంజ్ కార్యాలయంలో సమర్పించినట్లయితే ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బీఓ శాలిని, రైతులు గొలుసుల అంజయ్య, రాములు, భూస రాజు తదితరులు పాల్గొన్నారు.



# యేసు బోధనలు అందరికి మార్గదర్శకం

**-తిమ్మరాయినిపహాడ్ చర్చిలో**

**ఎమ్మెల్యే దొంతి**



**చెన్నారావుపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

ప్రపంచ వ్యాప్తంగా యేసు క్రీస్తు చెప్పిన బోధనలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలిచాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదిన వేడుకలు మండలంలో సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక తిమ్మరాయినిపహాడ్ గ్రామంలోని పునీత రాయప్ప చర్చిలో ఫాదర్ తుమ్మయాగారెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చర్చి ఫాదర్, గ్రామస్తులు, కుల క్రైస్తవ పెద్దల సమక్షంలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రేమ దయ గుణాలు కలిగి ఉండాలన్నారు. ఇందుకు యేసు ప్రభువు చూపిన మార్గం ఎంతో ఆదర్శనీయమన్నారు. యేసు కృపతో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి వైపు తీసుకెళుతానన్నారు. అలాగే మత సమరస్యానికి ప్రతీకగా క్రిస్మస్ నిలుస్తుందన్నారు. అలాగే పాతముగ్ధుంపురంలోని చర్చిలోని క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం..**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి పలువురు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేగా గెలిచాకా తొలిసారిగా ఎమ్మెల్యే మండలానికి వచ్చారు. స్థానిక తిమ్మరాయినిపహాడ్ చర్చి వద్ద ఫాదర్ తుమ్మయాగారెడ్డి, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి జయరాజు, ఎటుకూరి ప్రవీణ్, పూదోట నవీన్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు గజమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మరికొంత మంది క్రైస్తవ కుల పెద్దలు, గ్రామస్తులు, కార్యకర్తలు అభిమానులు ఎమ్మెల్యేకు పూలమాల వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్ళపెల్లి రవీందర్‌రావు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండలపార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అద్యక్షురాలు పార్వతమ్మ, ఉపాధ్యక్షులు రమేష్‌యాదవ్, సర్పంచ్‌లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, తూటి పావని, భద్రునాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, అలాగే పాతము గ్ధుంపురంలో యోహాను పరిశుద్ద దేవాలయంలో చర్చి ఫాస్టర్ రెవ.ఇ.సహోదర్, ఆకుల అశోక్, గోపు శ్రీనివాస్‌రెడ్డి, గట్ట రవీందర్, కన్నం భాస్కర్, శంకేషి రంజిత్, అలవాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఘనంగా తీర్థట్రస్ట్ అక్షితల శోభయాత్ర

**నల్లబెల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



అయోద్య రామమందిర నిర్మాణ శ్రీరామక్షేత్ర తీర్థ ట్రస్టు అక్షితల శోభయాత్ర సోమవారం మండల కేంద్రంలోని అంగరంగ వైభవంగా ఘనంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని సీతారామచంద్రస్వామి పల్లకిని మోయడంతో పాటు భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి గ్రామంతో పాటు దేశం మొత్తం ఎలాంటి ప్రకృతి వైపరిత్యాలు రాకుండా ప్రజలందరు సు:ఖ సంతోషాలతో పాడిపంటలతో వ్యాపార ఉద్యోగాలతో సంతోషంగా ఉండాలని ఆ రామచంద్ర ప్రభువును కోరినట్లు ఎమ్మెల్యే దొంతి పేర్కొన్నారు. మండల కేంద్రంలో జరిగిన శోభయాత్రలో అయోద్య రామాలయ నిర్మాణ తీర్థట్రస్టు సభ్యులు స్థానిక భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొని రామనామజపం, సంకీర్తనలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

**నల్లబెల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతుల రాజ్‌కుమార్ సోదరుడు రమేష్ మృతిచెందగా మృతుని కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావులు, సోమవారం పరామర్శించడంతో పాటు ఆ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మృతదేహంపై పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. వీరి వెంట వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, క్లస్టర్ ఇంచార్జి శివాజి, రాజిరెడ్డి, సూరయ్య, రవి తదితరులు ఉన్నారు.

# నర్సంపేట బిజెపి ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు

**నర్సంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

భారతరత్న అవార్డు గ్రహీత,దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్‌పేయి జయంతి కార్యక్రమం బిజెపి పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్ ఆధ్వర్యంలో అన్ని బూత్‌లలో నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ మాట్లాడుతూ దేశానికి సుపరిపాలన అంటే ఎలా ఉంటుందో చూపించిన ప్రధాని,అవసరం అయితే ప్రతిపక్షంలో కూర్చుంటాం కానీ అధికారం కోసం దిగజారం అని ఒక్క ఓటు తేడాతో ప్రభుత్వాన్ని కోల్పోయి తిరిగి ప్రజా తీర్పు కోరిన ఆదర్శ నాయకుడని అన్నారు.ప్రపంచ దేశాల ఆంక్షలు బెదిరింపులు లెక్కచేయకుండా ప్రోక్రాన్‌లో అణుపరీక్షలు నిర్విహించిన ధైర్య వంతుడని, కాశ్మీర్ నుండి కనాన్యకుమారి వరకు దేశం నలుమూలల స్వర్ణ చతుర్భుజ్ జాతీయ రహదారుల రూపకర్త అని అన్నారు.గ్రామలను ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన ద్వారా దేశంలోని అన్ని గ్రామాలను రహదారులను నిర్మించి పట్టణాలకు అనుసంధానం చేసిన మహనియుడు మాజీ ప్రధాన అటల్ బిహారి వాజ్‌పేయి అని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్, వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, బూత్ అధ్యక్షులు కోమండ్ల సప్తగిరి, చేను నరేష్, ఠాకూర్ విజయ్‌సింగ్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు గూడూరు



సందీప్, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్, శివ సింగ్, రాజేష్, లక్ష్మినారాయణ, కందికొండ శ్రీనివాస్, ప్రభాకర్ మరియు బిజెపి సభ్యులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..**

మాజీ ప్రధాని స్వర్గీయ అటల్‌బిహారీ వాజ్పేయి దేశానికే ఆదర్శప్రాయుడని బిజెపి నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో వాజ్పేయి 99వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బిజెపి నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ దామెరుప్పుల శేఖర్, జిల్లా కార్యదర్శి సంఘం శంకర్, జిల్లా నాయకులు వనపర్తి మల్లయ్య, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బానోతు వీరమ్మ, షిఫ్ట్ కేంద్ర ఇన్జార్జులు రమేష్, ఓబీసీ మోర్చా ఖాదర్ శక్తి కేంద్ర ఇంచార్జి మామిడాల రమేష్, శక్తి కేంద్ర ఇంచార్జులు కొండ లక్ష్మీనారాయన్, అఖిల్, రవితేజ, చిన్న శ్రీను, పాపయ్యపేట బూత్ అద్యక్షులు మేడి సంతోష్ పాల్గొన్నారు.



**నల్లబెల్లిలో..**

మాజీ ప్రధాని అటల్‌బిహారి వాజ్‌పాయి99వ జయంతిని పురస్కరించుకొని నల్లబెల్లి మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలో ఆ మహానుభావుడి చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేయడంతో పాటు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మిఠాయిలు, పండ్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు, తడుక అశోక్‌గౌడ్ మాట్లాడుతూ నాడు ప్రతిపక్షంలో ఉన్ననాడే ఐక్యరాజ్య సమితిలో దేశ ప్రతినిధిగా వెళ్లి హింది బాషలో మాట్లాడిన మహనీయుడు వాజ్‌పేయి అని ఆయన గుర్తు చేశారు. భారతదేశ గొప్పతనాన్ని సైతం ప్రపంచ స్థాయిలో నిలిపిన దైవాంశ సంబూతుడు అటల్‌బిహారి వాజ్‌పేయి అన్నారు. అలాంటి మహనీయున్ని కీర్తించడం మనందరి గొప్ప అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి, నాయకులు హామ్‌సింగ్ రాజ్‌పురోహిత్, పెరుమాండ్ల కోటి, సుదగాని ప్రమోద్, రాజు, నరేష్, గ్రామస్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## యేసు ప్రభు దీవెనెలు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**నర్సంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



యేసుప్రభు చల్లని దీవెనెలు ప్రతి ఒక్కరిపై ఉండాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలోని సీఎస్ఐ చర్చ్ నందు నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పెద్ది పాల్గొని క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ క్లస్టర్ బాధ్యులు, కౌన్సిలర్స్, పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చెన్నారావుపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వరంగల్‌లోని ఆర్య బాలుర ఉన్నత పాఠశాల రామన్న బడి గిర్మాజీపేటకి చెందిన పాఠశాల 1978-79 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కాంగ్రెస్ మండల నాయకుడు సాదు మదుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో చెన్నారావుపేట మండల నాయకుడు సాధు మదుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో చెన్నారావుపేట మండల కేంద్రం స్వగృహంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు వారి చిన్ననాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షుడు సొసైటి చైర్మన్, సమితి అధ్యక్షులు సాధు కొమురారెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బ్యాంకు మేనేజర్లు వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిర్నిబావిలో భీరన్నగుడికి భూమి పూజ

**దుగ్గొండి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



మండలంలోని గిరిౣబావిలో బీరన్నగుడికి భూమి పూజ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. యాదవ, కురుమ కులస్తుల కుల దైవమైన భీరన్నగుడికి రూపాయలు 50లక్షలు మంజూరి కాగా భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీరన్న గుడి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నాణ్యత ప్రమాణాలు లోపించకుండా పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూస సమత రాజు, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఆలయ చైర్మన్ బండారి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు అమ్మకుమారస్వామి, కార్యదర్శి చీర కట్టయ్య, సహాయ కార్యదర్శి కొక్కరకొండ ఆంజనేయులు, పెద్ద అన్నలింగయ్య, కుల పెద్దలు బొడిగొండ చంద్రయ్య, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, రాజు, నరిగె ఐలయ్య, కొరె రాజేష్, నరిగె బిక్షపతి, సొడారపు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోవులను పంపిణీ చేసిన పరమేశ్వర గోశాల యాజమాన్యం



**దేవరుప్పుల, డిసెంబరు 25 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలంలోని తూర్పుతండాకు చెందిన పరమేశ్వర గోశాల ఆధ్వర్యంలో సోమవారం గోవుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేశ్ అగర్వాల్ చేతుల మీదుగా దాదాపు పదిమంది రైతులకు గోవులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మహేశ్ అగర్వాల్ మాట్లాడుతూ లేగ దూడలు, వేములవాడ శివాలయంలో శివునికి ఇష్టమైన వాహనం నంది కనుక భక్తులు శివునికి ఇష్టమైన కోడెలను మొక్కుబడిగా చెల్లించుకుంటారు. భక్తుల విశ్వాసం శంకరుని నంది వాహనుడైన కోడెలను మొకునకబడిగా చెల్లిస్తారు. రైతులందరూ దేవుని ఇష్టమైన నందిగా భావించి కోడె దూడలను పేద రైతులైన వారికి వ్యవసాయానికి రైతులకు ఉపయోగపడుతుందని రైతుల మేలుకొరకై ఈ కార్యాచరణ చేపట్టామని, వాటిని పోషించలేని స్థితిలో రైతులు ఉన్నట్లయితే తిరిగి గోశాలకు అప్పగించాలని పిలుపునిచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులు ఈ మొక్కుబడిగా వచ్చిన కోడెలను, కటికవారికి అమ్మకూడదని, మహా పాపమని హెచ్చరించారు. రైతులు గ్రామ ప్రజలు క్షేమంగా ఉండేందుకు వ్యవసాయానికి ఉపయోగించుకుని బాగుండాలని మహేశ్ అగర్వాల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల రాష్ట్ర అధ్యక్షులు గాడిపెల్లి రాజేశ్వరరావు, గజ్జల రాధాకృష్ణ, గ్రామసర్పంచ్ నెహ్రూ సతమ్మ, వార్డుసభ్యులు క్రాంతి, గోశాల నిర్వాహకులు లకావత్ అశోక్, భూక్య పుని, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పేదలకు దుస్తుల పంపిణీ



**జనగామ టౌన్, డిసెంబరు 25 ప్రభాతవార్త :**

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేసినట్లు సత్యసేవ మహిళా సంక్షేమ సంఘం చైర్‌పర్సన్ గంధమాల్ల మహిమ రాణి తెలిపారు. ఈసందర్భంగా మహిహ రాణి మాట్లాడుతూ జనగామ పట్టణంలో సోమవారం ఇందిరమ్మ కాలనీలోని నిరుపేద మహిళలకు సత్యసేవ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన దుస్తులను అందచేసినట్లు తెలిపారు. మనకు ఉన్నదానిలో కొంత నిరుపేదలకు సాయం చేసి పేదలకు చేయూతను అందించడంలో కలిగిన ఆనందం మరెక్కడ లభించదని తెలిపారు. ప్రతీ క్రిస్మస్ సందర్భంగా తమ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియచేశారు. క్రీస్తు చూపిన శాంతి, ప్రేమ మార్గాన్ని ప్రతీ ఒక్కరూ ఆచరించాలని, ఆయన చేసిన హితబోధ ప్రపంచ మానవాళికి అనుసరణీయమని, అందరూ క్షమాగుణం, సేవాభావంతో మెలగాలని సందేశాన్ని అందిస్తూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు.

# అన్నదానం పవిత్రమైంది

**పాల్వంచ, డిసెంబర్ 25 – ప్రభాతవార్త:**

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని, అన్నదానం ఎంతో పవిత్రమైందని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక బాపూజీనగర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో పూజారులు దినకర శాస్త్రీ, పార్థసారథిల ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంట్యారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 2500 మంది భవాని, అయ్యప్ప స్వాములకు భక్తులకు అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో భవానీ గురుస్వామి గొర్ల నరేష్, లక్ష్మీనారాయణ గురు భవాని, మల్లేష్ నాయుడు, ముగితే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన సేవాలాల్ ట్రస్టు



**దేవరుప్పుల, డిసెంబరు 25 ప్రభాతవార్త :**

శ్రీ సేవాలాల్ మహారాజ్ ధర్మపరిరక్షణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం దేవరుప్పుల మండలం ధరావత్ తండా గ్రామం చింతబాయి తండా వాస్తవ్యులు, కునుసోతు మధుకర్ ఇల్లు గ్యాస్ సిలెండరు పేలి దగ్ధం కాగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50కేజీల బియ్యంతోపాటు రోజువారి నిత్యావసర సరుకులను వారికి అందచేశారు. ఈకార్యక్రమంలో ట్రస్టు సభ్యులు బానోతు మహేందర్‌నాయక్, గుగులోతు వీరేష్‌నాయక్, భూక్య శ్రీనునాయక్, భూక్య వెంకట్‌నాయక్, జాటోతు రాహుల్‌నాయక్, లకావత్ వెంకట్‌నాయక్, లకావత్ నాగరాజునాయక్, లకావత్ సురేష్‌నాయక్, కునుసోతు విజయ్‌నాయక్, గుగులోతు నర్సింహానాయక్, జాటోతు రామునాయక్, గేమనాయక్, స్థానికసర్పంచ్, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు క్రిస్టమస్ పండుగ ఎంతో పవిత్రమైనది



**కొడకండ్ల, డిసెంబరు 25 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలో గ్రామాల్లో పాకాల సీఎస్ఐ ఎఫిఫని చర్చినందు క్రీస్తు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో చిన్న పెద్దలు అందరు కలిసి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఫాస్టర్ చిరంజీవి, ఫనిగిరి గ్రూప్ ఉమెన్స్ సెక్రటరీ గాజుల సుజాత చిట్టి, జక్కుల జోసఫ్, చర్చికమిటీ సభ్యులు గాజుల జాన్‌పాల్, వల్కిశ్వేత, స్థానిక సర్పంచ్ జాజుల శ్రీలేఖ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతికి బయలుదేరిన ఎమ్మెల్యే

**పాలకుర్తి, డిసెంబరు 25 ప్రభాతవార్త :**



పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝూన్సీ రెడ్డిలు తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి దర్శించు కునేందుకు గాను మెట్లమార్గం ద్వారా నడుచుకుంటు వెళ్లుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు వెళ్లుతున్నట్లు తెలిపారు.

## కారు బోల్తా ప్రయాణీకులకు స్వల్పగాయాలు

**తరిగొప్పుల, డిసెంబరు 25 ప్రభాతవార్త :**

మండలపరిధిలోని బొంతగట్టు నాగారం గ్రామం దగ్గర ప్రమాదవశాత్తు లో లెవల్ కల్వర్టుపై నుంచి కారు బోల్తాపడింది. కారులో ప్రయాణీస్తున్న హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు పురుషులు, నలుగురు మహిళలు స్వల్పగాయాలతో బయటపడ్డారు. హైదరాబాద్ నుంచి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం గుబ్బెడ గ్రామానికి బంధువుల అంత్యక్రియలకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురైనట్లు తెలిపారు. క్షతగాత్రులను








# కేటీపీపీలో లారీ డ్రైవర్ మృతి

## ప్రధాన గేటు ముందర కుటుంబ సభ్యుల ఆందోళన





**గణపురం, ప్రభాతవార్త:**

మండలంలోని చెల్పూర్ శివారులోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గు అన్‌లోడ్ చేస్తుండగా పడి లారీ డ్రైవర్ బుర్ర కొమురయ్య(40) మృతి చెందిన ఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు..లారీ డ్రైవర్ బూర కొమురయ్య రోజు మాదిరిగానే కేటీపీపీలో హాధవరావుపల్లి ఓసి-3 నుండి జిఎస్ఎన్ఆర్ టిఎస్03యూఏ6009లారీతో బొగ్గు డంపింగ్ చేసేవాడని, సాయంత్రం కేటీపీపీలో బొగ్గు అన్‌లోడ్ చేస్తున్న క్రమంలో బొగ్గు మీద పడి మృతి చెందినట్లు తెలిపారు. కొమురయ్య మృతి చెందిన సమాచారం కుటుంబ సభ్యులకు తెలుపకుండా అధికారులు నిర్లక్ష్యం చేశారని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతదేహన్ని 100పడకల ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మృతదేహన్ని వెళ్లకుండా కేటీపీపీ ప్రధాన గేటు ముందు కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై మచ్చ సాంభమూర్తి సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి జెన్‌కో అధికారులతో మాట్లాడారు. మృతుడు కొమురయ్య మరణానికి జెన్‌కో అధికారుల నిర్లక్ష్యమేనని, మృతుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని కుటుంబ సభ్యుడు డిమాండ్ చేశారు. దీంతో సోమవారం రాత్రి వరకు అధికారులు హామీ ఇచ్చే వరకు కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఈమేరకు మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై మచ్చ సాంభమూర్తి తెలిపారు.

## గార్ల, బయ్యారం మండలాలను ఖమ్మం జిల్లాలో కలపాలి

**గార్ల, ప్రభాతవార్త:**



గత ప్రభుత్వ అసంబద్ధంగా నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా ఇక్కడి మండలాల ప్రజల అభిప్రాయం తెలుసుకోకుండా మహబూబాబాద్ జిల్లాలో కలిపిన గార్ల, బయ్యారం మండలాలను తిరిగి ఖమ్మం జిల్లాలోనే కలపాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారకరామారావు సోమవారం ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో యేండ్ల తరబడి నుండి గార్ల, బయ్యారం మండలాలు ఖమ్మం జిల్లాతో ఒక విశిష్టమైన అనుబంధం ఉందన్నారు. గతంలో తెలంగాణ జెఏసి చైర్మన్‌గా, మహబూబాబాద్ జిల్లా జెఏసి కో-చైర్మన్‌గా మండలాలను ఖమ్మం జిల్లాలోనే కొనసాగించాలని ఆనాటి జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్రప్రభుత్వానికి విన్నవించడం జరిగిందన్నారు. నియోజకవర్గ పరంగా ఇల్లందులోను జిల్లా భద్రాద్రి కొత్తగూడెం కాగా జిల్లా పరంగా మహబూబాబాద్‌లోను ఉండటం మండలాల ప్రజలకు మానసిక ఖమ్మం జిల్లాఓనే ఉండాలని ఉందన్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని కొన్నిప మండలాలు వికారబాద్‌లో, కొన్నిమండలాలు జహీరాబాద్‌లో, కొన్ని మండలాలు మహబూబ్‌నగర్‌లో ఉండటాన్ని గమనించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్ మండలాన్ని, నియోజకవర్గాన్ని మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఉండే విధంగా అధికారులను ఆదేశించారని, అదేవిధంగా గార్ల, బయ్యారం మండలాలను ఖమ్మంజిల్లాలోనే ఉండేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకొని ప్రజల ఇబ్బందులను దూరంచేయాలని ఆయన కోరారు.

# కేసులు వద్దు.. రాజీలు ముద్దు-ఎస్సై జీనత్ కుమార్



మరిపెడ,డిసెంబర్25,(ప్రభాతవార్త)

ప్రజలు కేసుల జోలికి వెళ్లోద్దని రాజీలే ముద్దు అని మరిపెడ ఎస్సై నిమ్మతోట జీనత్‌కుమార్ అన్నారు. సోమవారం మరిపెడ పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ ఈ నెల 26నేటి మంగళవారం నుండి 30శనివారం వరకు ఐదు రోజుల పాటు తొర్రూరు జెఎఫ్‌సిఎం కోర్టులో జరిగే లోక్ అధాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డ్రంక్అండ్ డ్రైవ్ కేసులు ఉన్న వారు తమ ఆధార్‌కార్డు, వెహికల్ పత్రాలు తమ వెంట తెచ్చుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కేసులు ఉన్నవారు ఆధార్‌కార్డు, మీసేవా సెంటర్‌లో లైసెన్స్ కొసం ధరఖాస్తు చేసుకున్న రశీదు తీసుకొని రావాలన్నారు. మైనర్ డ్రైవింగ్ లైసెన్స్ కేసులు ఉన్నవారు ఆధార్‌కార్డు, పదోవ తరగతి మెమో తీసుకొని రావాలన్నారు. ఈ లోక్ అధాలత్‌లో తక్కువ జరిమానాతో కేసులను క్లోజ్ చేసుకోవచ్చు న్నారు. ఈ అవకాశాన్ని కేసులు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు. ఆయన వెంట మూడవ ఎస్సై మౌలాన, సిబ్బంది ఉన్నారు.

# కురవి ఆలయ చైర్మన్ పదవి ఎవరికో?

**-స్థానికునికే ఇవ్వాలంటున్న ప్రజలు**

**-ఆశావాహుల్లో పలువురు నాయకులు**

కురవి,డిసెంబర్25,(ప్రభాతవార్త)

కురవి మండలకేంద్రంలో భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయ చైర్మన్ పదవి ఈసారి ఎవరిని వరించనుందోనని ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. అయితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాదించడంతో పలువురు నాయకులు ఆశావాహుల జాబితాలో చేరిపోయారు. వీరిలో ముఖ్యంగా నారాయణ రాజేంద్రకుమార్ గత కొంతకాలంగా కాంగ్రెస్‌లోనే ఉంటూ పార్టీ చేపట్టిన అనేక కార్యక్రమాలను ముందుండి నడిపించాడు. ప్రజల్లోకి బలంగా వెళ్లిన నాయకుడు ఆలయ చైర్మన్ అయితే ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాడని, భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తాడని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అనేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల సమస్యలపై పోరాడుతున్న అవిరె మోహన్‌రావు, బాదే వీరభద్రంలు కూడా చైర్మన్ రేసులో ఉన్నారు. ఎవరి ప్రయత్నాలు వారు కొనసాగిస్తున్నారు. వీరితో పాటు బాలగాని శ్రీనివాస్ కూడా ఆలయ చైర్మన్ పదవి రేసులో ఉన్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికి గతంలో







జరిగిన తప్పి దాలను జరుగకుండా వంశపారంపర్య అర్చకు లకు, నాయి బ్రహ్మణులకు సహకరిస్తూ ఆల యానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పిం చడంతో పాటు అందరికి న్యాయం చేసే వ్యక్తి, మండల కేంద్రానికి చెందిన వ్యక్తికే చైర్మన్ పగ్గాలు అప్ప జెప్పాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మహబూబాబాద్,డిసెంబర్25,(ప్రభాతవార్త)

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు చర్చిలల్లో క్రైస్తవులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సిఎస్ఐ చర్చిలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌తో పాటు జిల్లా ప్రిన్సిపల్ జడ్జి చంద్రశేఖరప్రసాద్‌లు ముఖ్య అతిథిలు హాజరయ్యారు. కేక్ కట్‌చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ యేసు అనేక బోధనాలు చేశాడని ప్రతి వ్యక్తి ఒక సంఘ సంస్కర్తలాగా మెలగాలన్నారు. సాటి వారికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. శత్రువులను సైతం క్షమించే గుణం కలిగి ఉండాలన్నారు. క్రైస్తవులకు అతి పవిత్రమైన పెద్దపండుగ క్రిస్మస్ అన్నారు. అనంతరం ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ మాట్లాడుతూ నేను గెలిచిన మొదటి పోగ్రాం క్రిస్మస్ పర్వదినం కావడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అదేవిధంగా ఎన్నికల ముందు యేసుక్రీస్తు సంఘాలు అన్ని ఏకతాటి మీదకు వచ్చి నా గెలుపుకు పూర్తి మద్దతు తెలుపుతామని నాకు అండగా నిలిచిన వారికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. మీకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు. ప్రజలందరు సుఖశాంతులతో, చిన్నా



పేదా తేడా లేకుండా వేడుకలు జరుపుకోవాలన్నారు. యేసు సువార్తతో జిల్లా ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి ఉమ, డాక్టర్ వీరన్న, ఎల్.బెన్ని, రేవరేన్ బి.ధర్మయ్య, సెక్రటరి జాన్ వివేకానంద్, ట్రెజరర్ ఎస్.జార్జ్, చర్చ్ పాస్టర్లు, క్రైస్తవ మతస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కులను మసిచేసిన మనుస్మృతి

నెహ్రూసెంటర్,డిసెంబర్25,(ప్రభాతవార్త)

జిల్లాకేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట కెవిపిఎస్ ఆధ్వర్యంలో సోమవారం మనుస్మృతి ప్రతులను దగ్ధం చేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రా మ్మూర్తి మాట్లాడుతూ మెజారిటీ ప్రజల మానవ హక్కులను మనుస్మృతి మసిచేయడం జరిగింద న్నారు. మానవ హక్కుల కోసం జీవితాంతం పోరాడిన బాబా సాహెబ్ అంబేద్కర్ తన ఉద్యమ తొలి నాళ్లలోనే మనుస్మృతిని బహిరంగంగానే తగుల బెట్టడని గుర్తు చేశారు. ఆనాడు మహద్ చెరువులోని నీటిపై దళితులకు కూడా హక్కు ఉందని చాటిచెప్పడానికి జరిగిన పోరాటమని మహర్లు, చంబర్లు, మాంగులతో పాటు వేలాది మందితో కలిసి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. లౌకిక పార్టీలో రోజురోజుకి బలపడుతున్నా హిందుత్వ శక్తులను తుద ముట్టించడానికంటే బిజెపిని రాజకీయంగా



ఎన్నికలలో ఓడిస్తేనే సరిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందుల మహేందర్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు బోడ లక్ష్మణ్ నాయక్, గుంజె హన్మంతు, టీపిరి యాకయ్య, చేపూరి గణేష్, నాగెల్లి సురేష్, మహంకాళి యాకన్న, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

## రామస్వామి ఆశయాలను కొనసాగించాలి

కురవి,డిసెంబర్25,(ప్రభాతవార్త)

స్వాతంత్ర్య సమరయోధుడు పొతుగంటి రామస్వామి ఆశయాలను కొనసాగించాలని తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాపర్తి యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని నేరడలో రామస్వామి చిత్రపటానికి నివాలులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని ఈ ప్రాంతంలోని అన్నివర్గాల ప్రజలతో మమేకమై తన మరణాంతరం తన భౌతికకాయాన్ని మెడికల్ కాలేజికి ఇవ్వడం వెనుక త్యాగం, ముందుచూపు ఉందన్నారు. రామస్వామి మెరుగైన సమాజంవైపు పయనించి వాటి మంచి చెడులను విశ్లేశించి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడ్డాడని అన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రతినిధి సింగు రమేష్, నాయకులు చిలుకపల్లి ముత్తులింగం, నామ పద్మాకర్, ముత్తయ్యచారి, మదనాచారి, రామస్వామి కుటుంబ సభ్యులు జానాబాయి, కృష్ణ చైతన్యలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

గార్ల, డిసెంబర్25 (ప్రభాతవార్త):

ఎద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి గంగావత్ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రతికా ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఏపిఎస్ విధానాన్ని పునరుద్దించాలని, 317జీఓ బాధితులకు న్యాయం చేయాలని, పిఆర్‌సి కమిటిని వేసి జూలై1నుండి అమలు చేస్తు ఐఆర్‌ను ప్రకటించాలన్నారు. బదిలీలు, పదోన్నతులు, నియామకాలను చేపట్టాలని, సమానపనికి సమానవేతనం ఇవ్వాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, సిఎం హమీమేరకు 5570 పిఎస్‌హెచ్ఎం పోస్టులను వెంటనే మంజూరు చేస్తూ నోటిఫికేషన్ ద్వారా భర్తిచేయాలని కోరారు. భాషాపండితులు, పిఈటిలకు పదోన్నతులు కల్పించాలని, జాతీయ నూతన విద్యావిధానాన్ని రద్దుచేయాలని, స్పెషల్ టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంటు ఇవ్వాలి, ట్రెజరీలో ఆమోదం పొంది ప్రభుత్వం వద్ద పెండింగులో ఉన్న బిల్లును తక్షణమే విడుదల చేయాలని, ఏజన్సిఏరియాలోని ఖాళీపోస్టులను గిరిజనుల ద్వారా భర్తి చేయాలని ఆయన కోరారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఇరుముడి కట్టిన మాజీ ఎమ్మెల్యే



మహబూబాబాద్,డిసెంబర్25,(ప్రభాతవార్త)

మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, కుమారుడు సూర్యచంద్ర, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డిలు గత కొన్ని రోజుల క్రితం అయ్యప్ప మాలాధారణ చేసుకున్నారు. ఈ సందర్భంగా అనేక పూజా కార్యక్రమాలతో పాటు భిక్ష కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. ఎంతో పవిత్రంగా అయ్యప్పస్వామి పూజలు చేసుకొని సోమవారం స్థానిక అయ్యప్ప ఆలయంలో ఇరుముడి కట్టుకున్నారు. ఇరుముడి కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, పార్టీ శ్రేణులు, బంధువులు, నియోజకవర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలసిన నెహ్రూనాయక్



కురవి,డిసెంబర్25,(ప్రభాతవార్త)

మహబూబాబాద్ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలుపొందిన డాక్టర్ మురళినాయక్‌ను సోమవారం దోర్నకల్ నియోజకవర్గ నాయకులు మాలోతు నెహ్రూనాయక్‌ను కలసి పుష్పగుచ్ఛం అందజేసి ఎమ్మెల్యే దంప తులను ఘనంగా సన్మానించారు.ఆయన వెంట మాలోతు భూపాల్‌సింగ్, గుగులోతు లాలునాయక్, దోర్నకల్ మండల అధ్యక్షుడు జగదీష్, ఉపేందర్‌గౌడ్, బిక్షపతి, నరేష్, నవీన్, తరుణ్, విజయ్ ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



మరిపెడ,డిసెంబర్25,(ప్రభాతవార్త)

భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటికొమ్ము యుగంధర్‌రెడ్డి అన్నారు. సోమవారం అబ్బాయిపాలెం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు యుగంధర్‌రెడ్డిని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య, కావెండ్ల వెంకన్న, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు జినక సైదులు, రామ్మూర్తి, జినక రామ్మూర్తి, సుందర్, సోమయ్య, తీగల యాకన్న, రాములు, రాగం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ఆధార్‌కేంద్రాలను ఏర్పాటు చేయాలి

గార్ల, డిసెంబర్25 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని 20గ్రామపంచాయితీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండాఅదనపు ఆధారు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వ అధికారులను సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈనెల28 నుండి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించనున్న ప్రజాపాలనలో భాగంగా గ్రామ సభలు నిర్వహించి సంక్షేమపథకాలు అందించడానికి శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో ఆధార్ తప్పనిసరి ఉన్నందున అదనంగా ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రం, ఉమ్మడి జిల్లా పేరుతోనే ఉన్నందున అప్‌డేట్ కోసం వేలాదిమంది మార్చుకోవాల్సి ఉన్నందున అదనపు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తు

**నెల్లికుదురు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

ప్రభువైన ఏసుక్రీస్తు సర్వలోక రక్షకుడు అని మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు, కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు సత్యపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఇంపిరీయల్ బాప్టిస్టు చర్చులో నిర్వహించిన ఏసుక్రీస్తు జన్మధిన వేడుకలకు ముఖ్య అతిధులుగా విచ్చేసి మాట్లాడుతూ. . . . ప్రభువైన ఏసుక్రీస్తు సకల జీవులను రక్షించువాడన్నారు. ఏసుక్రీస్తు పుట్టిన రోజును క్రిస్మస్ డేగా జరుపుకుంటామన్నారు. అంతకు ముందు క్రీస్తు జన్మధిన కేక్‌ను కట్‌చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం నిరుపేదలకు దస్తుల పంపిణీ, అన్నధాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు కాసం లక్ష్మారెడ్డి, పెరుమాండ్ల గుట్టయ్య, పులి వెంకన్న, రత్నపురం యాకయ్య, మౌనేందర్, సలుగు పూర్ణచందర్, మద్ది రాజేష్, అరుణ్ కుమార్, వెన్నం క్రాంతి, చట్ల యాకయ్య, సంఘ పెద్దలు బిట్ల లక్ష్మయ్య, అబ్రహాం, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో. . . . .**

**నర్సింహులపేట :** మండల కేంద్రంతోపాటు మండలంలోని రామన్నగూడెం, కౌంసల్యదేవిపల్లి, పెద్దనాగారం, వంతడుపల గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకుని నృత్యాలు, కోలాటాలతో చేపట్టిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం నిరుపేదలకు దస్తుల పంపిణీ, అన్నధాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చు ఫాదర్లు ప్రభు, చరణ్, మేరీ, కొత్త సోమయ్య, ఏసు పాదం తదితరులు పాల్గొన్నారు.

**పెద్దవంగరలో. . . . .**

**పెద్దవంగర:** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని వడ్డెకొత్తపల్లి, చిట్యాల, గంట్లకుంట గ్రామాలలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కాంగ్రెస్‌నాయకులు క్రిస్టియన్‌లకు క్రిస్మస్ దుస్తులను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో మతసామరస్యాన్ని కాపాడుతుందని రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు రక్షణ కల్పిస్తుందన్నారు. ప్రజల మధ్య శాంతి, ఐక్యత నెలకొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు డేవిడ్‌రాజ్, వెంకటరత్నం, జలగం జాషువా, నాయకులు బండారు వెంకన్న, దంతాలపల్లి రవి, ఉపేందర్, పల్లపు శ్రీనివాస్, పాక శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, మొగులగాని శారధ, వల్లపు మహేష్, ఉపసర్పంచ్ ఈదురు లచ్చమ్మ, రజినికాంత్, చిట్యాల శోభ, రాములు తదితరులు పాల్గొన్నారు.





## భవన నిర్మాణ కార్మికసంఘం ఎన్నిక

**ఇనుగుర్తి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

భవన నిర్మాణ కార్మికసంఘం నూతన మండల కమిటీ ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంఘం మండల అధ్యక్షులుగా సొప్పరి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శిగా వడపల్లి కొండయ్య, ఉపాధ్యక్షులుగా ముత్యాల శ్రీనివాస్, కోశాధికారిగా మేఖల హరికృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుంపల రాజయ్య, దుంపల రాజు, ఉత్తపు శ్రీను, బొబ్బల ఎల్లయ్య, ఇస్లావత్ శంకర్, నల్లమల యాకన్న, ములుక లక్ష్మన్, పప్పుల అంజి, సొప్పరి రమేష్, కృష్ణమూర్తి, ఉప్పలయ్య, శ్రీను, బిక్షపతి, గిరిబాబు, చందర్, అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భక్తిశ్రద్దలతో క్రిస్మమస్ వేడుకలు



**గార్ల, డిసెంబర్25 ప్రభాతవార్త:**
సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తు పుట్టిన పర్వధినాన్ని పురష్కరించుకొని మండలంలో ఏసుక్రీస్తు భక్తులు సోమవారం మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. మండలంలోని గార్ల, జీవంచిపల్లి, పోచారం, పినిరెడ్డిగూడెం, రాంపురం, నగరం, యాదనాయకపురం, ముల్కనూరు, సీతంపేట, వివిధ గ్రామాలలోని ఆర్‌సిఎం, సిఎస్ఐ, పెంతేకోస్తు, చర్చిలలో క్రైస్తవులు భక్తి శ్రద్దలతో ప్రత్యేక ప్రార్థనలు చేసి, కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలోని ఇంధిరానగర్, అంబేద్కర్ నగర్ లలోని చర్చిలలో క్రైస్తవులు భక్తిశ్రద్దలతో సర్వలోక రక్షకుడు, శాంతి మార్గదర్శకుడు ఏసుక్రీస్తును భక్తిగా ప్రార్థనలతో వేడుకున్నారు. ఆర్‌సిఎం చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలలో ఫాస్టర్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతు సాటి మనుషులతో ప్రేమ, దయ, కరుణ త్యాగం యేసు జీవితం అందరికి బోదపడేలా చేసిందని సూచించారు. సర్వలోక రక్షకుడు చూపిన మార్గంలో ప్రతిఒక్కరు నడవాలని, ప్రేమతో దేనినైనా జయించవచ్చని ఆయన జీవితం ప్రపంచానికి మార్గనిర్ధేశం చేసిందని అన్నారు. అనంతరం హిందు, ముస్లీం సహోదరులతో మేరీక్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలుపుకొని కులాలు వేరైనా మనమంతా ఒక్కటేనని చాటారు. జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, సొసైటి చర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సర్పంచులు అజ్మిర బన్సిలాల్, వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, మూడ్ శివాజీచౌహన్, ఎంపిటిసిలు శీలంశెట్టి రమేష్, మాళోత్ వెంకట్‌లాల్, పసుపులేటి సుజాత, రాజకుమారి, నాగరాజు, గుండెబోయిన నాగమణి, మంజుల, వివిధ పార్టిల నాయకులు, అధికారులు మండల క్రైస్తవ సహోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయా చర్చిలకు చెందిన ఫాస్టర్లే జాన్‌పాల్, జోసఫ్, థామ్సన్, మతబోదకులు, కులపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అత్యుత్సాహం : సీఐటీయూ నాయకుల ఆరోపణ

**కొత్తగూడెం, డిసెంబర్ 25 – ప్రభాతవార్త:**
సింగరేణి హెడ్డాఫీస్ వద్ద నేడు ఎన్నికల ప్రచారం సీఐటీయూ ఆధ్వర్యంలో చేస్తుండగా పోలీసులు అడ్డుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ... సింగరేణి ఎన్నికల సందర్భంగా హెడ్డాఫీస్ బయట మాత్రమే ప్రచారం చేయాలని, లోనికి అనుమతి లేదని చెప్పిన సింగరేణి యాజమాన్యం, ఎన్నికల నిబంధనలు విరుద్ధంగా నేడు అధికార పార్టీకి తొత్తులుగా మారి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వచ్చిన సందర్భంగా హెడ్డాఫీస్‌లోనికి అనుమతించకపోవడంతో పోలీసులు, నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు సీఐటీయూ నాయకులను దూరంగా నెట్టివేశారు. ఐఎన్‌టీయూసీ మైకులు బయటికి రావాలని నినాదాలు చేస్తూ శాంతియుతంగా ఆందోళన నిర్వహించారు.

# తొర్రూరు వార్త

## కుటీర నిర్మాణానికి దాతలు సహకరించాలి



**నర్సింహులపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థాన ఆవరణలో చేపట్టనున్న అయ్యప్పల కుటీర నిర్మాణానికి దాతలు సహకరించాలి నర్సింహులపేట మాజీ సర్పంచ్ దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం అయ్యప్ప కుటీర నిర్మాణానికి సంబందించిన భూమి పూజ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అయ్యప్ప స్వాములు కుటీరం నిర్మించుకోవడానికి అందరు సంయుక్తంగా ముందుకు రావడం సంతోషింపతగ్గ విషయం అన్నారు. కుటీర నిర్మాణం ఖర్చుతో కూడిన ప్రక్రియ ఐనందున భక్తులు, గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా తమకు తోచిన ఆర్థిక సహాయం అందచేసి సహాకరించాలన్నారు. అనంతరం దాతలు అందచేసిన మండల కేంద్రానికి చెందిన ఎనగాండ్ల క్రిష్ణారెడ్డి రూ. 1లక్ష, దామోదర్ రెడ్డి రూ. 25వేలు గురుస్వామి, గూడురుకు చెందిన కనకం రూ. 50వేలు అందించడానికి ముందుకు రావడంతో స్వాములు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా హనుమాన్ భక్తుల ఇరుముడి



**నర్సింహులపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

మండలంలోని పడమటిగూడెం గ్వామ తండాలో సోమవారం హనుమాన్ భక్తులు ఇరుముడితో రామభక్త హనుమాన్‌కు తమతమ మొక్కులను చెల్లించుకునేందుకుగాను ఆలయాలకు తరలివేళ్ళారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు వీరునాయక్, నవీన్, ప్రవీణ్, సుమన్, చంద్రశేఖర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేతో కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**గార్ల, డిసెంబర్25 ప్రభాతవార్త:**
లోకరక్షకుడు ఏసుక్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా జరుపుకుంటున్న క్రీస్‌మస్ వేడుకలలో భాగంగా సోమవారం ఇల్లందు నియోజక వర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యతో కలిసి మండల నాయకులు క్రైస్తవ మతస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్‌మస్ వేడుకలను పరష్కరించుకొని ఇల్లందు పట్టణ ప్రసిడెంట్ దొడ్డ డానియల్ తన స్వగ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిజగా పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్యను కాంగ్రేస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనతో కలిసి వారి కుటుంబానికి క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రసిడెంట్ ధనియాకుల రామారావు, టిపిసిసి సోషల్‌మీడియా మండల ఇన్‌చార్జ్ గుడిచుట్టు నవీన్‌యాదవ్, తదితరులున్నారు.





# అంబులెన్స్ నిర్వహణలో నిర్లక్ష్యం..!

## నిధుల లేమి కారణమంటున్న వైద్యులు

**గూడూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

గూడూరు సిహెచ్‌సికి అనుసంధానంగా ఏర్పాటు చేసిన అంబులెన్స్ నిర్వహణ పట్ల నిర్లక్ష్యం చోటు చేసుకుంటున్నదనే ఆరోపణలు వినపడుతున్నాయి. అ్యతవసర చికిత్స నిమిత్తం ఈ ఆసుపత్రి నుండి భాధితులను తరలిస్తున్న సమయాల్లో ఇవి బయట పడుతున్నాయి. నిధుల లేమి కారణంగా ఈ అంబులెన్స్ నిర్వహణపై సవతితల్లి ప్రేమ కొనసాగుతున్నట్లు తెలుస్తున్నది. రెండేళ్ల క్రితం ప్రత్యేక నిధులు వెచ్చించి జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు అంబులెన్స్‌లను కేటాయించిన సందర్భంగా గూడూరు సిహెచ్‌సికి కూడా ఒక అంబులెన్స్ ఇచ్చారు. 108 అంబులెన్స్‌లకు ఏమాత్రం తీసిపోని సౌలభ్యాలతో ఏర్పాటైన ఈ అంబులెన్స్‌లను నిర్వహించే విషయంలోనే ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలుస్తున్నది. ప్రమాదాలకు, తీవ్ర అనారోగ్యానికి చికిత్సకై సిహెచ్‌సికి వచ్చే రోగులకు అత్యవసర చికిత్స అవసరమైతే సుదూర ప్రాంతాల్లోని పెద్ద ఆసుపత్రులకు సదరు పేషంట్లను తరలించడానికి ఈ అంబులెన్స్‌లను ఉపయోగించేందేకు ఏర్పాటు చేసారు. 108 అంబులెన్స్‌లు కేవలం పేషంట్లు ఉన్న స్థానం నుండి సమీప ఆసుపత్రులకు మాత్రమే తరలించే అవకాశం ఉంది. డిఎంఎఫ్ నిధులతో 'బేసిక్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్' పేరుతో సిహెచ్‌సిలో అందుబాటులో ఉంచిన ఈ వాహనంలో అత్యవసర చికిత్స కోసం పేషంట్లను తరలించాలంటే వారికి సంబంధించిన వారు అంబులెన్స్‌కు తమ స్వంత ఖర్చుతో ఇంధనం సమకూర్చుకోవాల్సి ఉంటుం ఈ నిబంధనతో ఇక్కడ అందుబాటులో ఉంచిన అంబులెన్స్ నిర్వహణకు తొలుత స్థానిక ఒక యువకుడిని డ్రైవర్‌గా ఏర్పాటు చేసి కొంత కాలం నిర్వహించారు. ఆ తర్వాత డ్రైవర్ వేతనం రెగ్యులర్‌గా చెల్లించలేని పరిస్థితిలో ఆ యువకుడు విరమించుకోగా ఆ తర్వాత 104




వాహనంపై పని చేసిన డ్రైవర్‌కే ఈ అంబులెన్స్ నిర్వహణ భాధ్యతను అప్పగించారు. అంబులెన్స్ నిర్వహణకు సంబంధించి మొదటి నుండి కొన్ని ఆరోపణలు వినిపించినప్పటికీ ఐదు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని ఇందులో వరంగల్‌కు తరలించే సందర్భంలో ఈ వ్యవహారం ప్రత్యక్షంగా బయటపడింది. దీంతో క్షతగాత్రుడిని తరలించేందుకు వచ్చినవారు ఓ దశలో ఆసుపత్రి సూపరిండెంట్‌తో కూడా చరవాణిలో తగువులాడిన పరిస్థితి చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడిన మండలంలోని గాజులగట్టు గ్రామానికి చెందిన మహేందర్ అనే వ్యక్తికి ఆసుపత్రిలో ఆక్సిజన్ పెట్టి ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం అతడిని అత్యవసర చికిత్స కోసం ఇదే అంబులెన్స్‌లో వరంగల్‌కు తరలించారు. అయితే ఇందులో పేషెంట్‌కు ఆక్సిజన్ అందించే అవకాశం ఉన్నప్పటికీ ఆక్సిజన్ సిలిండర్ అందుబాటులో లేదని చెప్పి సదరు క్షతగాత్రుడిని ఆక్సిజన్ పెట్టకుండానే తరలించిన వ్యవహారం వివాదాస్పదమైంది. ఈ నిర్లక్ష్యానికి ఎవరు భాధ్యులంటూ కూడా పలువురు ఆగ్రహం వ్యక్తం చేసారు. వరంగల్ వరకు వెళ్లేందుకు సరిపడా ఇంధనానికి ముందుగానే డబ్బులు చెల్లించిన సంబంధీకులు ఆ తర్వాత ఆక్సిజన్ సౌలభ్యం లేదని మార్గమధ్యంలోనే మరో అంబులెన్స్‌లోకి పేషెంట్‌ను తరలించి వరంగల్‌కు తీసుకువెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు తెలిసింది. ఆ తెల్లవారి దీనిపై స్పందించిన ఆసుపత్రి సూపరిండెంట్ ఆశ్చర్యకరమైన విషయాలు వెల్లడించారు. అంబులెన్స్ అందుబాటులో ఉన్నప్పటికీ దాని నిర్వహణకు అవసరమైన గ్రాంటు ఏదీ కూడా తమకు రాదని చెప్పారు.



అంబులెన్స్ మొరాయించిన కొన్ని సందర్భాల్లో ఆరోగ్యశ్రీ నిధులు వెచ్చించి దానికి మరమ్మతులు చేయించాల్సి వచ్చిందని తెలిపారు. ఇదిలా ఉండగా ప్రత్యేక నిధులతో అందుబాటులో ఉంచిన ఈ అంబులెన్స్‌ల నిర్వహణ భాధ్యతను కూడా 108 నిర్వాహకులకే అప్పగిస్తే ప్రయోజనం ఉండేదని వైద్యఆరోగ్యశాఖకు చెందిన జిల్లా ఉన్నతాధికారి ఒకరు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం గమనార్హం. నిర్వాహణకు ఎలాంటి ప్రత్యేక నిధులు కేటాయించకుండా అంబులెన్స్‌ను రన్ చేయడం కష్టంతో కూడుకున్న పని అన్నారు. పేషంట్‌ను తరలించే సమయంలో కేవలం ఒక డ్రైవర్ తప్ప వైద్య సహాయం అందించేందుకు టెక్నిషియన్ కూడా ఉండకపోవడం అనేది కూడా ఇబ్బందికర విషయంగా భావించాలన్నారు. ఏదిఏమైనా ఒక సదుద్దేశ్యంతో ప్రత్యేక నిధులు వెచ్చించి సిహెచ్‌సిలో అందుబాటులో ఉంచిన అంబులెన్స్ నిర్వహణ విషయంలో కూడా అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. వీటి నిర్వహణకు ప్రత్యేక నిధుల కేటాయింపుల విషయంలో కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం ధృష్టి సారించాలని, ఇందుకు స్వతహాగా వైద్యుడైన స్థానిక ఎమ్మెల్యే తగిన విధంగా స్పందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.




## క్రికెట్ క్రీడాపోటీలు ప్రారంభించిన ఎంపిపి



**గంగారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

మండలంలోని మర్రిగూడెం గ్రామంలో లయన్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడోత్సవాలను ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు సోమవారం బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ యువత క్రీడా రంగంలో ముందుండాలని కోరారు. క్రీడలు యువత మధ్య స్నేహ భావాన్ని పెంచుతాయని, ఇదే స్ఫూర్తితో మర్రిగూడెంలో నిర్వహిస్తున్న క్రీడోత్స వాలను ఎలాంటి గొడవలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణం మధ్య జరుపుకోవాలన్నారు. నిర్వాహకులు భాధ్యతాయుతంగా వ్యవహరించి క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పుల్సం శివకుమార్, సువర్ణపాక లక్ష్మీనర్సు, సువర్ణపాక బొజ్జారావు, గౌతం, నరేష్, సమ్మయ్య, దీపక్, తానీషా, ఈసం అనిల్ పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కేసముద్రం, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

కేసముద్రంలోని పలు చర్చిలలో సోమవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా చర్చిలలో క్రిస్మస్ కేక్‌లను కట్ చేసి ప్రత్యేక ప్రార్థనల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్ కుటుంబాల వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలని యేసుక్రీస్తును వేడుకున్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావుతో పాటు ఆ పార్టీ నాయకులు అంబటి మహేందర్‌రెడ్డి, బండారు వెంకన్న, బండారు దయాకర్, సర్పంచ్ భట్టు శ్రీనివాస్, రావుల మురళి, వసంతరావు, సుధాకర్, అయూబ్‌ఖాన్, సమ్మయ్యగౌడ్, ప్రవీణ్, నవాజ్, కమల్, శంకర్, బద్య, సంపత్, మహేష్, వీరేష్, శ్రీను, జలేందర్, విజేందర్, రాంచందర్, గణేష్, మహేందర్ పాల్గొన్నారు.

## 55వ డివిజన్ బిజెపి అధ్యక్షులు బూర సురేందర్ గౌడ్ సస్పెండ్

**ప్రభాతవార్త-బాలసముద్రం:**

పార్టీ నియమ నిబంధనలు ఉల్లంఘించి,పార్టీకి అప్రతిష్ట కలిగేలా ప్రవరిస్తూ,క్రమశిక్షణ రాహిత్యానిసికి పాల్పడినందుకు హనుమకొండ జిల్లా 55వ డివిజన్ అధ్యక్షులు బూర సురేందర్ గౌడ్‌ను భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి సస్పెండ్ చేయడమైనది అని ఈ సస్పెన్ తక్షణమే అమల్లోకి వస్తుంది అని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు తెలియజేశారు.

## చర్చిల ప్రాంగణాల్లో క్రిస్మస్ వేడుకల సందడి



**గూడూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

మండలంలో సోమవారం క్రిస్టియన్ కుటుంబాలు క్రిస్మస్ పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలం కేంద్రంతో సహా మండలంలోని అన్ని చర్చిల్లో పండుగ ప్రత్యేక ప్రార్థనల సందడి కొనసాగింది. లోక రక్షకుడైన యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుకునే క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఆదివారం రాత్రి నుండే పండుగ సందడి ప్రారంభమైంది. క్రిస్మస్ సందర్భంగా చర్చిలకు తరలి వెళ్లిన క్రిస్టియన్ కుటుంబాల వారు అక్కడ బైబిల్ సూక్తులు పఠించి సామూహిక ప్రార్థనా గీతాలు ఆలపించారు. ఆయా చర్చిల పాస్టర్లు క్రిస్మస్ ప్రత్యేకత గురించి తమ ప్రసంగాల ద్వారా వినిపించారు. అనంతరం మేరీ క్రిస్మస్ నినాదాల మధ్య క్రిస్మస్ కేక్‌లు కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. గూడూరులోని కల్వరి, బిలీవర్, సిఎస్ఐ చర్చిలలో కూడా పాస్టర్లు ఆనంద్, దీపిక్‌ల ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిపి పాల్గొన్న వారితో కేక్‌లు కట్ చేయించారు. పేదలకు దుస్తులు పంపిణి చేసారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళన సందడి

**కేసముద్రం, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

కేసముద్రం మండల కేంద్రంలోని అరవింద జూనియర్ కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం తమ కార్యకలాపాలతో సందడి చేసారు. ఈ కళాశాలలో 2000-2002 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు కేసముద్రంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్ వేదికగా సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో వివిధ వృత్తుల్లో స్థిరపడి రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ అందరు ఒకేచోట కలుసుకోవడం ఆనందంగా ఉందంటూ హర్షం వ్యక్తం చేసారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో రాము, యాకుబ్‌రెడ్డి, కరుణాకర్, దిలీప్, రవి, వర్షగోయల్, హేమలత, అనిత, కవిత, మనోహర్‌రెడ్డి, రవి, శ్రీనివాస్, నరేష్, నరేందర్, విజయ్, బాలాజీ, ఉమ, స్వరాజ్యం, దీప, నాగవాణి, శ్రీనాథ్‌రెడ్డిలతో పాటు పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# అంతా చల్లగా ఉండాలని దేవతలకు మొక్కులు

**-అన్ని సక్రమంగా సాగి జాతర విజయవంతం కావాలి**
**-మంత్రి సీతక్కను కలిసిన నార్లాపురం రైతు**
**-సీతక్క దేవతల దర్శనం చిన్నపాటి మినీ జాతర వలె ఉంది**
**-అన్ని మండలాల ఉండి భారీగా కదలి వచ్చిన కాంగ్రెస్ నాయకులు**

మేడారం, ప్రభాతవార్త :

అందరూ చల్లంగా ఉండే విధంగా సమ్మక్క సారలమ్మ దేవతలు దీవిస్తారని రాష్ట్ర శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ఉదయం ఆమె మేడారాన్ని సందర్శించారు. పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు, ఈవో రాజేందర్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ, ఎస్పీ గౌస్ ఆలం,



ఘనస్వా గతం పలికారు. దేవతలను దర్శించు కుని మొక్కులు సమర్పించారు. జిల్లా అధికారులు అంతా దేవతలను దర్శించుకుని పూజలు చేశారు. జిల్లా పంచా యతీ అధికారి వెంకయ్య, డీఎస్పీ రవీందర్, డీపీఆర్వో రఫిక్, జిల్లా మహిళా ప్రెసిడెంట్ రేగా కళ్యాణి, మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్, సహకార బ్యాంకు చైర్మన్ పులి సంపత్‌గౌడ్, మొక్కులు



సమర్పించిన వారిలో ఉన్నారు. అన్ని సక్రమంగా సాగి జాతర విజయవంతం కావాలి. జాతర సందర్భంగా భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను పనులు సక్రమంగా సాగి జాతర విజయవంతం కావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ గౌష్ఆలం అన్నారు. గతంలో కంటే ఈ సారి జాతరను అధిగమించాలని సమస్యలు లేకుండా భక్తులకు సునాయసంగా తల్లులను దర్శించుకుని తిరిగి ప్రయాణం అయ్యే విధంగా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అంతేకాకుండా భక్తులకు కావాల్సిన త్రాగునీరు, పారిశుద్ధ్య పనులు, రాత్రి పూట దర్శించుకునే విధంగా కరెంటు సౌకర్యం ఎల్లవేళలా



ఉన్నట్లయితే భక్తులు ఎప్పటికి దర్శనం చేసుకుని వెళ్తుంటారన్నారు. పోలీసు శాఖ నుండి భద్రత ఏర్పాట్లను పటిష్టంగా చేస్తున్నట్లు తెలిపారు. తాడ్వాయి నుండి మేడారం వరకు, మేడారం నుండి నార్లాపురం మీదుగా వస్త్ర వరకు బస్సులకు ఇబ్బందులు కలుగకుండా ట్రాఫిక్ జామ్‌లు కాకుండా డివిజన్ స్థాయి అధికారులు పహారా కాస్తారని అన్నారు.

**-సీతక్క దేవతల దర్శనంతో చిన్నపాటి మినీ జాతరనే ఉంది**

జిల్లా మంత్రి సీతక్క దేవతలను దర్శించుకోవడంతో 9 మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా శాఖల అధికారులు భారీగా తరలి వచ్చారు. దీంతో గద్దెల ప్రాంతం అంతా జనంతో నిండిపోయింది. అంతేకాకుండా గద్దెల ముందు భాగం నుండి ఐటిడిఎ క్యాంపు ఆఫీస్ వరకు రోడ్లన్ని జనంతో నిండిపోయాయి. ఎప్పుడు సీతక్క మేడారం వచ్చినా భారీ ఎత్తున జనం రావడం పరిపాటిగా మారింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వ మానవాళికి ప్రేమను పంచిన కరుణామయుడు యేసుక్రీస్తు

**క్రిస్మస్ వేడుకలలో మంత్రి సీతక్క**

ఏటూర్‌నాగారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త:

విశ్వ మానవాళికి ప్రేమను పంచిన కరుణా మయుడు యేసుక్రీస్తు అని క్రిస్మస్ వేడుకలో రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఆమె హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రిగా ఎన్నికైన సీతక్క మొట్టమొదటి సారిగా మండల కేంద్రానికి విచ్చేస్తుండటంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలుకుతూ ఎడ్లబండిపై ఆమెనుఊరేగింపుగా తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వస్తున్న సీతక్క ప్రజలకు అభివాదం తెలిపారు. అనంతరం చర్చిలో ఆమె కట్ చేసి క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అనాథలకుదుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో మత సామరస్యాన్ని కాపాడుతుందని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నేను మంత్రినైనా సరే మీ ఇంటి ఆడ బిడ్డనే అని గుర్తు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని జీసిసి కార్యాలయం నుండి రామాలయం వరకు నూతనంగా మంజూరైన సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు.

**మృతుల కుటుంబాలకు పరామర్శ :**

మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమా దంలో మృతి చెందిన మంతెన కాంతయ్య, మంతెన శంకర్ కుటుంబ సభ్యులను పరా మర్శించి ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రముఖ నాయకులు, కీ।।శే।। మడుగూరి పోతు రాజు సతీమణి రాజేశ్వరమ్మ సంవత్సరికం



సందర్భంగా ఆమె వారి చిత్ర పటాలకు నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.



అనంతరం పెండ్యాల ప్రభాకర్, టాస్క్ ఫోర్స్ సిఐ పెండ్యాల దేవేందర్‌ల తండ్రి దుర్గయ్య వార్షికో త్సవం సందర్భంగా ఆ కుటుంబాన్ని పరామర్శించి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ కుటుంబ సభ్యులు మంత్రి సీతక్కను శాలువాతో సన్మానించారు. ఆయా కార్యక్రమాలలో ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, ములుగు జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, జిల్లా నాయకులు ఖలీల్ ఖాన్,గుడ్ల దేవేందర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఆయూబ్‌ఖాన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట మట రఘు, ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న యల్లయ్య, సరికొప్పుల శ్రీనివాస్, వావిలాల నర్సింగరావు, ఉప సర్పంచ్ కర్ల అరుణ , ఫాస్టర్ శామ్యూల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీస్తుబోధనలు సర్వజనులకు ఆచరణీయం

**ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు**
**మంత్రి కొండా సురేఖ**

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

సర్వ మానవాళికి ప్రేమను పంచిన కరుణామయుడు ఏసుక్రీస్తు అని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని లేబర్ కాలనీ లోని సిబిసి చర్చి, దేశాయిపేట చర్చి, ఖమ్మం రోడ్ కమాన్ ఎదురుగా ఉన్న ఏసుక్రీస్తు విశ్వాసుల సహవాసంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గంలోని ప్రముఖ చర్చిలలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మానవాళి క్రీస్తు బోధనలైన శాంతి, ప్రేమ మార్గాలను పాటిస్తూ ప్రశాంతంగా జీవించా లన్నారు. దైవదూత ఏసుక్రీస్తు ఆశీర్వాదంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండా లన్నారు. అన్ని మతాలకు సమాన ప్రతిపత్తి కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందన్నారు. ఈ సందర్భంగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు



కృషి చేసిన వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలకు, క్రైస్తవ సోదర సోదరీ మణులకు మంత్రి కొండా సురేఖ కృత జ్ఞతలు తెలిపారు. అనంతరం పాస్టర్లు మంత్రి కొండా సురే ఖకు పుష్ప గుచ్చాలు అంద జేసి శాలువాతో ఘనంగా సత్క రించారు. ఈ వేదు కలకు మంత్రి కొండా సురేఖ మనువడు కొండా శ్రేయాన్స్ మురళీకృష్ణ పటేల్‌తో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ఏలియా, కలకోట్ల రాజు, వివిధ చర్చిల సంఘ కాపరులు, మాజీ కార్పొరేటర్లు కత్తెరశాల వేణుమాధవ్, కేడల పద్మ జనార్ధన్, మంతిని సునీత, బిల్ల పవన్, కొండా దంపతుల అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రిస్టియన్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకు అధికారులు సిద్ధంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి :



అదనపు కలెక్టర్లు పర్మార్ పింకేశ్‌కుమార్, సహాసిని, జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎంపీడీవోలు, ఎమ్మార్వోలతో ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించ డానికి అధికారులు అందరూ సిద్ధంగా ఉండాలని నియోజకవర్గం, మండల, గ్రామస్థాయిలలో ప్రత్యేక అధికారుల బృందాలను నియమించి మహాలక్ష్మీ, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, రైతు భరోసా తదితర పథకాలు (ఆరు గ్యారంటీల) కోసం ఉదయం 8నుంచి 12గంటల వరకు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు రెండు దఫాలుగా దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ప్రజలకు చేరువగా పాలన అందించడానికి తెలంగాణ ప్రభుత్వం ఈ పథకం ప్రవేశ పెట్టిందని, జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు దశల వారీగా సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు ఆరు గ్యారంటీలు అందించడం కోసం ఈ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టింద న్నారు. దరఖాస్తుదారుల సౌకర్యార్థం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి వారికి కావాల్సిన కుర్చీలు, టెంట్లు, తాగునీరు, మహిళలకు పురుషులకు వేర్వేరుగా క్యూలైన్లను తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు ఒకరోజు ముందు ప్రతి గ్రామాలలో వార్డుల్లో దండోరా వేయించి సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకు ముందు ప్రభుత్వ సందేశం వినిపించి కార్యక్రమాలను ప్రారంభించా లన్నారు. గ్రామస్థాయిలో గ్రామపంచాయతీ పట్టణ స్థాయిలో వార్డు ఆఫీసులలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమాలు నిర్వహించ బోయే తేదీలు, సమయాలను ముందస్తుగా ప్రజలకు తెలియచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో అనిల్‌కుమార్, సీపీఓ ఇస్మాయిల్, డీఆర్‌డీవో మొగులప్ప, డీపీవో రంగాచారి, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్, డీఎస్ఓ రోజారాణి, బీడబ్ల్యూఓ జయంతి, అన్నిశాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో భక్తుల రద్దీ

ప్రభాతవార్త-బాలసముద్రం:

వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి ఆలయానికి భక్తులు పోటెత్తారు.వరుస సెలవులు అందునా సోమవారం కావడంతో సమ్మక్క జాతరకు ముందు ఎములాడ రాజన్న సన్నిధికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.స్వామివారి దర్శించకోవడానికి భక్తులు క్యూలైన్లలో కిక్కిరిసిపోయారు.దీంతో రాజన్న దర్శనానికి నాలుగు గంటల సమయం పడుతున్నది.భక్తుల రద్దీ దృష్ట్యా గర్భాలయంలో ఆర్జిత సేవలను అధికారులు రద్దు చేశారు.వేములవాడలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటున్నారు.భద్రాచలం వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు కొనసాగుతున్నాయి.వేడుకల్లో మూడో రోజైన సోమవారం ముత్తంగి అలంకారంలో సీతారాముల వారుభక్తులకు దర్శనమిస్తున్నారు.